


ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
27-12-2025
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 115

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



# కొత్త సంవత్సరం...
# కొత్త కిక్కు...

**"ఖని" లో కల్తీ మద్యం కిక్కు**

- జోరుగా కల్తీ మద్యం అమ్మకానికి సర్వం సిద్ధం.
- కల్తీ మద్యం బెల్టు షాపులకు తరలింపు.

కొత్త సంవత్సరమునికి మద్యం ప్రియులకు కొత్త కిక్కు ఇచ్చే విధంగా మద్యం వ్యాపారస్తులు భారీగా కల్తీ మద్యం అమ్మకానికి సిద్ధమవుతున్నట్లు స్థానికులు అనుకుంటున్నారు. గోదావరిఖని ప్రాంతంలో మద్యం వ్యాపారస్తులు సిండికేట్ గా మారి న్యూ ఇయర్ వేడుకల్లో భారీగా కల్తీ మద్యం అమ్మడానికి సర్వం సిద్ధం. తెలంగాణలో పండుగలు, న్యూ ఇయర్ వేడుకలు వస్తే మద్యం వ్యాపారస్తులకు పండగే గోదావరిఖని ప్రాంతంలో మద్యం వ్యాపారస్తులు న్యూ ఇయర్ వేడుకల్లో కల్తీ మద్యం అమ్మడానికి మద్యం వ్యాపారస్తులు జోరుగా కల్తీ మద్యాన్ని నిలువ చేశారని స్థానికులు అనుకుంటున్నారు.

2లో

# మా అయ్య మొగోడు..
# తెలంగాణ తెచ్చిన మొనగాడు

## మా అయ్య పేరు బరాబర్ చెప్పుకుంటా

## రేవంత్ రెడ్డి చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు

- దమ్ముంటే ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ నేర్చుకో
- ఢిల్లీకి సంచులు మోసి పదవి కాపాడుకోవడం కాదు
- ఇచ్చిన హామీలను అమలు చేసి చూపాలి
- బిఆర్ఎస్‌లో ఉంటే ఆరికెపూడి ఎక్కడికి పోయినట్లు
- సిఎం రేవంత్‌కు కెటిఆర్ సవాల్




కేసీఆర్ ఒక్క ప్రెస్‌మీట్‌కు సీఎం రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇక కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ రెడ్డి గుండె ఆగి చస్తాడని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు దోసల అనిల్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

**హైదరాబాద్,(ప్రభాత సూర్య):** తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కేటీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు అని కేటీఆర్ అన్నారు. మా అయ్య పేరు బరాబర్ చెప్పుకుంటానని స్పష్టం చేశారు. నీ లెక్క సంచులు మోసుకుంటే నీ పిల్లలు చెప్పుకోరు అని విమర్శించారు. రేవంత్ రెడ్డిని కొడంగల్‌లో ఎమ్మెల్యేగా గెలవకుండా చేసే బాధ్యత మాది అని వ్యాఖ్యానించారు.

2లో



# ప్రపంచ చరిత్రలోనే
# ఒక మైలురాయి..

- కనీవినీ ఎరుగని రీతిలో సమ్మక్క సారలమ్మమహా జాతర
- శాశ్వతంగా 200 ఏళ్ళు నిలిచేలా గద్దెల పునర్నిర్మాణం
- మేడారం అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి..
- ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట..
- ప్రతి నిర్మాణంలో సంస్కృతికి ప్రతిబింబించేలా చర్యలు..
- సమ్మక్క సారలమ్మ పూజారుల సంఘం ఆమోదంతోనే ముందుకెళ్తున్నాం..
- పనులు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నాం..
- 30 ఏళ్ల నాటి కోయల తాళపత్ర గ్రంధాల్లోని విశేషాలకు శిల్ప రూపం..
- అధికారులతో కలసి ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క

ప్రపంచ చరిత్రలోనే సమ్మక్క సారలమ్మ మహా జాతర నిర్మాణ పనులు ఒక మైలు రాయిగా నిలిచిపోతాయనీ ,నిర్మాణ పనులు 200 ఏళ్లపాటు చెక్కుచెదరకుండా ఉండేలా చేపడుతున్నామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ ,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క అనసూయ పేర్కొన్నారు.



# రేవంత్ మెరిట్ కోటా సిఎం

- కెటిఆర్ మేనేజ్‌మెంట్ కోటా మంత్రి
- కెసిఆర్ పిట్టకథలు చెప్పి రాష్ట్రాన్ని దోచాడు
- కంటోన్మెంట్, జూబ్లీహిల్స్‌లో ప్రజలు బుద్ధి చెప్పారు
- కెటిఆర్ ఇకనైనా విమర్శలు మాని నిర్మాణాత్మకంగా పనిచేయాలి
- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎద్దేవా

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రేవంత్ రెడ్డి మెరిట్ కోటాలో సీఎం అయితే... నువ్వు మేనేజ్‌మెంట్ కోటాలో రాజకీయాల్లోకి వచ్చావంటూ కేటిఆర్‌ను ఉద్దేశించి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు.

2లో

# ప్రభుత్వంపై కెసిఆర్ సమరశంఖం

- నిధులు, నీళ్లు, నియామకాలపై మరోమారు జంగ్
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో భారీ బహిరంగ సభలు
- పాలమూరు-రంగారెడ్డికి అన్యాయంపై నిలదీసే యత్నం
- మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల ముఖ్య నేతలతో సమీక్ష



6లో

## భారత క్రికెట్ యువ సంచలనం
# వైభవ్ సూర్యవంశీ

### రాష్ట్రపతి చేతుల మీదుగా బాల పురస్కార్ స్వీకరణ



**న్యూఢిల్లీ,(ప్రభాత సూర్య):** భారత క్రికెట్ యువ సంచలనంవైభవ్ సూర్యవంశీకి ప్రతిష్టాత్మక అవార్డు లభించింది.

2లో

# బీఆర్ఎస్ పార్టీ టైర్ పంక్చర్ అయ్యింది

- గజ్వేల్ నియోజకవర్గంలోనే సర్పంచ్‌లు గెలవలేదు
- కేసీఆర్‌కు అందుకే గుబులు పట్టుకుంది
- మంత్రి వివేక్ వెంకటస్వామి ఎద్దేవా



**మెదక్,(ప్రభాత సూర్య):** బీఆర్ఎస్ పార్టీ టైర్ పంక్చర్ అయ్యిందని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.

## కట్టుకున్న వాడే కాలయముడయ్యాడు


- ప్రేమించి పెళ్లి చేసుకున్నా..నిత్యం అనుమానమే
- పెట్రోల్ పోసి భార్యకు నిప్పటించిన దుర్మార్గుడు

## ఫోన్ ట్యాపింగ్ కేసులో
# సిట్ దూకుడు

- ఆరా మస్తాన్ రెండోసారి విచారణ
- సిట్ విచారణకు సహకరిస్తానని చెప్పిన మస్తాన్

**హైదరాబాద్,(ప్రభాత సూర్య):** తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో భాగంగా ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, 'ఆరా' పోల్ స్టాటజీస్ సంస్థ వ్యవస్థాపకుడు

2లో



## ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు

(మొదటి పేజీ తరువాయి)

ఆరా మస్తాన్‌ను జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక దర్యాప్తు బృందం శుక్రవారం విచారించింది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ నేతృత్వంలో ఏర్పాటైన నూతన సిట్ ఈ విచారణ ప్రారంభించింది. ఈ విచారణ సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి కీలక అంశాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. ఇప్పటికే రెండు సార్లు పోలీసులు ఆరా మస్తాన్‌ను ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈసారి విచారణలో భాగంగా ఆయన గతంలో ఇచ్చిన స్టేట్‌మెంట్లను తిరిగి పరిశీలించి, కన్ఫర్మేషన్ కోసం అదే ప్రశ్నలను మరోసారి అడిగినట్లు తెలుస్తోంది. సిట్ అధికారులు 2020 సంవత్సరం నుంచి ఆరా మస్తాన్ వివిధ కీలక రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులతో మాట్లాడిన ఫోన్ కాల్స్ రికార్డింగ్స్‌ను సమగ్రంగా పరిశీలించారు. ఈ కాల్ డేటా ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందా? జరిగితే ఎవరి ఆదేశాల మేరకు జరిగింది? అనే అంశాలపై సిట్ అధికారులు దృష్టి సారించినట్లు సమాచారం.సిట్ అధికారుల విచారణ అనంతరం ఆరా మస్తాన్ మీడియాతో మాట్లాడారు. నూతనంగా ఏర్పాటు చేసిన సిట్ తనను ఈరోజు విచారణకు రావాలని పిలిచిందని అన్నారు. అధికారుల పిలుపు మేరకే తాను హాజరయ్యానని తెలిపారు. గతంలో అడిగిన ప్రశ్నలనే మరోసారి అడిగి, తన వాంగ్మూలాన్ని నిర్ధారించు కున్నారని వెల్లడించారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు తాను స్పష్టమైన సమాధానాలు ఇచ్చానని చెప్పుకొచ్చారు. తన ఫోన్ ట్యాపింగ్ 2020 సంవత్సరం నుంచే జరుగుతోందన్న అనుమానం ఉందని తెలిపారు. అప్పటి నుంచి తన కాల్స్, కమ్యూనికేషన్‌పై నిఘా ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు.

### ఆళ్లగడ్డ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

## ఆళ్లగడ్డ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

### కారును ఢీకొన్న ట్రావెల్ బస్సు

- ప్రమాదంలో నలుగురు హైదరాబాదీల మృతి
- ప్రమాదంపై మంత్రి జనార్ధన్ రెడ్డి ఆరా

**నంద్యాల,న్యూఢిల్లీ :** ఆళ్లగడ్డ మండలం నల్లగట్లలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు, ట్రావెల్స్ బస్సు ఢీకొని నలుగురు అక్కడికక్కడే మృతిచెందగా..

మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. ఈ ప్రమాదంలో వేగంగా దూసుకెళ్లిన కారు.. డివైడర్‌ను దాటి ఎదురుగా వస్తున్న సీజీఆర్ ట్రావెల్స్ బస్సును ఢీకొట్టింది. దీంతో ఈ ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. మృతులంతా హైదరాబాద్ వాసులుగా తెలుస్తోంది. మృతిచెందిన వారిని గుండురావు(60), శ్రావణ్ (22), నరసింహ, బన్నీగా గుర్తించారు. తోటి ప్రయాణికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బాధితులను రక్షించి స్థానికంగా ఉన్న ఆస్పత్రికి తరలిస్తున్నారు. మరోవైపు ఘటనా స్థలాన్ని డీఎస్పీ ప్రమోద్ కుమార్ సైతం పరిశీలించారు. ఈ ప్రమాదంపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నలుగురు మృతిచెందడం అత్యంత దురదృష్టకరం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంపై జిల్లా అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు తక్షణమే వైద్య సహాయం అందించాలని ఆదేశించారు. ఘటనా స్థలానికి వెళ్లి అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని ఆజ్ఞాపించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తరచూ రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోతున్న క్రమంలో ప్రయాణికులు, వాహనదారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి జనార్దన్ రెడ్డి సూచించారు.

## కట్టుకున్న వాడే కాలయముడయ్యాడు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ నగరంలోని నల్లకుంటలో దారుణం జరిగింది. ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను అనుమానంతో ఓ కిరాతకుడు దారుణంగా హత్య చేశాడు. అది కూడా పిల్లల ముందే ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. భార్యపై విచక్షణారహితంగా దాడి చేయడమే కాకుండా ఆమెపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. దీంతో తీవ్రంగా గాయపడిన మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. అడ్డువెళ్లిన కూతురును కూడా మంటల్లోకి తోయగా ఆమె తృటిలో తప్పించుకుంది. ఈ ఘటన స్థానికంగా సంచలనం రేపింది. నల్గొండ జిల్లా హుజూరాబాద్‌కు చెందిన దంపతులు వెంకటేశ్, త్రివేణి నల్లకుంటలో నివాసం ఉంటున్నారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న వీరికి ఓ కూతురు, కుమారుడు ఉన్నారు. అయితే ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను వెంకటేశ్ తరచూ అనుమానిస్తుండే వాడు. ఈ విషయంపై భార్యను తీవ్రంగా వేధించేవాడు. వారి మధ్య తరచూ గొడవలు జరిగేవి. తాజాగా భర్త వేధింపులు తాళలేక భార్య త్రివేణి పుట్టింటికి వెళ్లింది. దీంతో అక్కడికి వెళ్లిన వెంకటేశ్.. తాను మారానని, ఇకపై బాగా చూసుకుంటానంటూ నమ్మించి త్రివేణిని హైదరాబాద్‌కు తీసుకొచ్చాడు. అయితే తీసుకొచ్చిన కొద్దిరోజులకే ఆమెను అతి దారుణంగా చంపేశాడు. ఎప్పటిలాగే అనుమానంతో భార్యతో గొడవకు దిగి విచక్షణ మరిచి ఆమెపై దాడి చేశాడు. అంతటితో ఆగకుండా త్రివేణిపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు.అడ్డుకున్న కూతురినీ మంటల్లో తోసేసిన వెంకటేశ్ అక్కడి నుంచి పరారయ్యాడు. అరుపులు, కేకలు విన్న స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేసి ఇద్దరినీ స్థానిక ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే త్రివేణి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కూతురు స్వల్పగాయాలతో బయటపడింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలించారు. కేవలం 12 గంటల్లోనే వెంకటేశ్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. . బాగా చూసుకుంటానని నమ్మించి తమ కుమార్తెను ఇలా దారుణంగా చంపేశాడంటూ త్రివేణి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## భారత క్రికెట్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ

(మొదటి పేజీ తరువాయి)

14 ఏళ్లకే వరల్డ్ రికార్డ్స్ క్రియేట్ చేస్తున్న ఈ చిచ్చరపిడుగును.. ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ వరించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అతడు శుక్రవారం ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నాడు. క్రికెట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచినందుకు గాను ఈ అరుదైన గౌరవం లభించింది. విజయ్ హజారే ట్రోఫీలో ఇటీవల ఎంట్రీ ఇచ్చిన వైభవ్ సూర్యవంశీ కేవలం 36 బంతుల్లోనే సెంచరీ, 84 బంతుల్లో 190 పరుగులతో చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. బిహార్‌కు చెందిన వైభవ్ సూర్యవంశీ దేశవాళీ క్రికెట్లో సత్తా చాటి.. రంజీల్లో అరంగేట్రం చేసిన అత్యంత పిన్న వయస్కుడి (12)గా రికార్డు సాధించాడు. అలానే ఐపీఎల్-2025లో రాజస్తాన్ రాయల్స్ తరఫు వేగవంతమైన సెంచరీ నమోదు చేయడం ద్వారా మరోసారి వార్తల్లో నిలిచాడు. గుజరాత్ టైటాన్స్ వంటి పటిష్ట బౌలింగ్ విభాగం ఉన్న జట్టుపై కేవలం 35 బంతుల్లోనే సెంచరీ చేసి.. ఐపీఎల్ చరిత్రలోనే చిన్న వయసులో ఈ ఘనత సాధించిన భారత తొలి బ్యాటర్‌గా నిలిచాడు. ప్రస్తుతం భారత అండర్-19 జట్టు తరఫున వైభవ్ ఆడుతున్నాడు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌లలోనూ అండర్-19 వన్డేల్లో ఫాస్టెస్ట్ సెంచరీలు నమోదు చేశాడు.

# ప్రపంచ చరిత్రలోనే ఒక మైలురాయి..





ఉ ం ట ు ం ద ని

**ములుగు,(ప్రభాత సూర్య):** ప్రపంచ చరిత్రలోనే సమ్మక్క సారలమ్మ మహా జాతర నిర్మాణ పనులు ఒక మైలు రాయిగా నిలిచిపోతాయనీ ,నిర్మాణ పనులు 200 ఏళ్లపాటు చెక్కుచెదరకుండా ఉండేలా చేపడుతున్నామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ ,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క అనసూయ పేర్కొన్నారు. 4 వేల టన్నుల గ్రానైట్ పై ఆదివాసీ చరిత్ర సంస్కృతి తెలియజేసే 7,000 బొమ్మలతో సమ్మక్క సారలమ్మ నిర్మాణం పనులు వేగవంతంగా సాగుతున్నాయని స్పష్టం చేశారు. శుక్రవారం ములుగు జిల్లా మేడారంలో సమ్మక్క సారలమ్మ పునర్ నిర్మాణం పనులు పరిశీలించేందుకు హైదరాబాదు నుంచి మీడియా ప్రతినిధుల బృందం వచ్చింది. సమ్మక్క సారలమ్మ చరిత్ర ,పునర్నిర్మాణ నిర్మాణ పనులు ఆదివాసీల మూలాలు జాతర చరిత్రను మీడియా బృందానికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరను ఈసారి కొత్త రూపుతో.. వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు.. వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరిగే జాతరకు తెలంగాణతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి కోటి మందికి పైగా భక్తులు తరలి వస్తారని అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు. ఈసారి ఎప్పుడూ కల్పించే తాత్కాలిక సౌకర్యాలతోపాటు శాశ్వత నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని ఎన్నడూ లేనివిధంగా రూ.251 కోట్లతో మేడారం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. ఇందులో ప్రధానంగా వనదేవతల గద్దెల విస్తరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందనీ ఈ పనులకే రూ.101 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. పునరుద్ధరణ పనులు చేపట్టే సమయంలో గిరిజన పూజారులతో అనేకసార్లు సమావేశాలు నిర్వహించి పూజారుల సంఘం అభిప్రాయం తీసుకుని పూజారులను ఒప్పించడం జరిగిందని, ఒకే లైన్లో వన దేవతలు ఉండడం వలన భక్తులు దర్శనాలు చేసుకోవడానికి సులువుగా ఉంటుందని పేర్కొన్నారు. పూర్వకాలంలో గిరిజనులకు పసుపుతో ఎంతో బంధం ఉందని, శాస్త్రీయంగా పసుపుతో పలు వ్యాధులను నయం చేసుకునే అవకాశం ఉందని దీనిని వాడకం చేయడం వలన పూర్వం లో ఆదివాసులు ఎలాంటి వ్యాధుల బారిన పడిన పసుపును వాడుకున్నారని తెలిపారు. సమ్మక్క తల్లి గోత్రం బండారి గోత్రమని, తమ ఆదివాసీల సాంప్రదాయం ప్రకారం ప్రతి పనిని కుడి నుండి ఎడమవైపు నడుస్తుందని, నవగ్రహాలు సైతం కుడి నుండి ఎడమవైపే తిరుగుతున్నాయని వివరించారు. స్వస్తిక్ ఏర్పాటు చేసే విషయంలో సైతం పకృతి సిద్ధాంతాన్ని ఆచరించామని పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులు ఒకే వరుస క్రమంలో సులభతరంగా దర్శనం చేసుకునే అవకాశం తెలిపారు. జాతర కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా జరుపుతామని మంత్రి తెలిపారు. చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఈసారి సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహిస్తున్నామని భక్తులందరూ విజయవంతనికి కృషి చేయాలని సహకరించాలని కోరారు. ఆదివాసిల సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీటవేస్తూ ప్రతి నిర్మాణం చేపడుతున్నామని సంస్కృతి ప్రతిబింబించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆదివాసి పూజార్ల సంఘం ప్రతినిధుల ఆమోదంతోనే పునర్నిర్మాణ పనులు చేపట్టామని వివరించారు. చరిత్రలో సుమారు 250 ఏళ్ల పాటు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాల్లో ఎక్కడ రాజీ పడకుండా పనులు చేపట్టేలా ప్రతినిత్యం సమీక్షిస్తున్నామని నిత్యం మంత్రుల బృందం పరిశీలిస్తూ అధికారులకు సూచనలు చేస్తూ పనులు ముమ్మరం చేస్తున్నామని తెలిపారు. ఈ పనులు తుది దశకు చేరుకున్నాయని త్వరలో పూర్తికానున్నాయని. తెలిపారు గతంలో రేవంత్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా మేడారం సందర్శించారని తెలిపారు.

## కొత్త సంవత్సరం... కొత్త కిక్కు...



(మొదటి పేజీ తరువాయి)

గోదావరిఖని: కొత్త సంవత్సరమునికి మద్యం ప్రియులకు కొత్త కిక్కు ఇచ్చే విధంగా మద్యం వ్యాపారస్తులు భారీగా కల్తీ మద్యం అమ్మకానికి సిద్ధమవుతున్నట్లు స్థానికులు అనుకుంటున్నారు. గోదావరిఖని ప్రాంతంలో మద్యం వ్యాపారస్తులు సిండికేట్ గా మారి న్యూ ఇయర్ వేడుకల్లో భారీగా కల్తీ మద్యం అమ్మడానికి సర్వం సిద్ధం. తెలంగాణలో పండుగలు, న్యూ ఇయర్ వేడుకలు వస్తే మద్యం వ్యాపారస్తులకు పండగే గోదావరిఖని ప్రాంతంలో మద్యం వ్యాపారస్తులు న్యూ ఇయర్ వేడుకల్లో కల్తీ మద్యం అమ్మడానికి మద్యం వ్యాపారస్తులు జోరుగా కల్తీ మద్యాన్ని నిలువ చేశారని స్థానికులు అనుకుంటున్నారు.

**బెల్ట్ షాపులకు మద్యం తరలింపు**

న్యూ ఇయర్ వేడుకలకు చుట్టు పక్కన ఉన్న పల్లెలకు సుందిళ్ల, జనగామ, ఎలకలపల్లి గేటు, పెద్దంపేట్ గ్రామాలకు బెల్ట్ షాపులకు కల్తీ మద్యం భారీ మొత్తంలో ఇప్పటికే సరఫరా చేశారని స్థానికులు చర్చించుకుంటున్నారు. అంతేకాకుండా న్యూ ఇయర్ వేడుకల్లో బెల్ట్ షాపులో యజమానులు అధిక ధరలకు అమ్మడానికి సిద్ధంగా ఉన్నారని గ్రామాల ప్రజలు అనుకుంటున్నారు. ఇప్పటి నుండే చుట్టుపక్క గ్రామాల్లో న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా గల్లీకో ఒక బెల్ట్ షాపులు ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయని స్థానికులు చర్చించుకుంటున్నారు.

**బ్రాండెడ్ మద్యం లో చీప్ లిక్కర్**

బ్రాండెడ్ మద్యంలో చీప్ లిక్కర్ కలపడానికి పక్క రాష్ట్రాల నుండి నైపుణ్యం గల వ్యక్తులను తీసుకువచ్చారని స్థానికులు అనుకుంటున్నారు. అధిక ధరలు పలికే మద్యం బాటిలలో చీప్ లిక్కర్ కలిపి మద్యం వ్యాపారస్తులు విచ్చలవిడిగా వ్యాపారం కొనసాగించే అవకాశాలు ఉన్నాయని స్థానికులు అనుకుంటున్నారు. గోదావరిఖనిలోని మద్యం ప్రియుల ఆరోగ్యాలతో చెలగాటమాడమే కాకుండా మద్యం వ్యాపారస్తులకు ధనార్ధన ప్రధానమని స్థానికులు అనుకుంటున్నారు.

**మామూళ్ల మత్తులో ఎక్సేంజ్ అధికారులు.**

గోదావరిఖని ప్రాంతంలో కల్తీ మద్యం జోరుగా జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపో వడం ఏంటని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు. సంబంధిత అధికారులకు మద్యం వ్యాపారస్తుల నుండి భారీగా మామూలు ముడుతున్నాయని మద్యం ప్రియులు అనుకుంటున్నారు. ఏది ఏమైనా గోదావరిఖని ప్రాంతంలో మద్యం వ్యాపారస్తులు భారీగా కల్తీ మద్యం కొనసాగిస్తున్న వ్యాపారస్తులపై తగిన చర్యలు తీసుకొని మద్యం ప్రియుల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం సంబంధిత అధికారులకు ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

న్యూ ఇయర్ వేడుకల్లో మద్యం ప్రియులు అధికంగా మద్యం తాగి రోడ్లపైనా కనబడితే పోలీసులకు పట్టు పడితే జైలుకు వెళ్లడం తప్పదని పోలీస్ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇది ఇలా ఉంటే తెలంగాణ ప్రభుత్వం న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా మద్యం దుకాణాలు రాత్రి 12 గంటల వరకు అమ్మకాలు కొనసాగించవచ్చని అధికారులు చెబుతున్నారు.

## బీఆర్ఎస్ పార్టీ టైర్ పంక్చర్ అయ్యింది

(మొదటి పేజీ తరువాయి)

అందుకే కేసీఆర్ పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మెదక్ జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి.. గజ్వేల్ లో తొంబైకి పైగా స్థానాల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు సర్పంచులుగా గెలిచారని అన్నారు. దీంతో కేసీఆర్ గుండెల్లో గుబులు మొదలైందని ఎద్దేవా చేశారు. ఓటమిని భరించలేక తోలు తీస్తా అని కాంగ్రెస్ పార్టీ మీద విమర్శలకు దిగుతున్నారని అన్నారు. కేసీఆర్ తనను గెలిపించిన గజ్వేల్ ప్రజల సమస్యలు పట్టించుకోలేదు కానీ తోలు తీస్తాడంట. గతానికంటే ఎక్కువగా దుబ్బాక లో 56 స్థానాల్లో కాంగ్రెస్ గెలిచిందని అన్నారు. సిద్దిపేటలో సర్పంచ్ క్యాండిడేట్ దొరకడమే కష్టంగా ఉండేది.. కానీ ఇప్పుడు ప్రతి స్థానంలో అభ్యర్థిని పెట్టాం కొన్ని గెలిచాం అన్నారు. కార్యకర్తల కష్టం వల్లే ఇన్ని స్థానాలు గెలుపొందాం అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పథకాలపై ప్రజలలో మంచి స్పందన ఉందన్నారు. పార్టీ శ్రేణులు ప్రజల్లో ఉండి వారి కష్టాలు, సమస్యలు తెలుసుకోండి. అప్పుడే నాయకుడికి ప్రజలకు మధ్య బాండింగ్ ఏర్పడుతుందన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు ఎక్కువ నిధులు , ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వమని ముఖ్యమంత్రి కోరానని అన్నారు. జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ కు బలం లేదు అన్నారు.. ఇరవై వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందాం. గెలిచిన సర్పంచులందరినీ ముఖ్యమంత్రితో కలిపిస్తా.. మీ శ్రమ గొప్పది.. కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ సర్పంచ్ ఎన్నికల్లో చూపించారని వారిని అభినందించారు.

## రేవంత్ మెరిట్ కోటా సిఎం

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. అదే కోటాలో వచ్చి సిరిసిల్ల ఎమ్మెల్యే అయి.. మంత్రి అయ్యావంటూ వ్యంగ్యంగా అన్నారు. రేవంత్ రెడ్డి ఇండిపెండెంట్‌గా జడ్పీటీసీ, ఎమ్మెల్యేగా గెలిచారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి ఎంపీగా గెలిచి.. ప్రస్తుతం సీఎం అయ్యారని వివరించారు. మెరిట్ కోటా,పేమెంట్ కోటా, మేనేజ్‌మెంట్ కోటా ఎవరిదో తెలంగాణ ప్రజలకు తెలుసునన్నారు. పీసీసీ అధ్యక్షుడుగా రేవంత్ రెడ్డి అయిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. ఎప్పుడు అధికారం తమకే ఉంటుందని బీఆర్ఎస్ హయాంలో నియంత పాలన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మిమ్మల్ని రేవంత్ రెడ్డి ఓడించి ఇంటికి పంపారని చెప్పారు. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి చేతిలో మీకు ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. దమ్ముంటే రేవంత్ రెడ్డి ఛాలెంజ్ స్వీకరించాలంటూ కేటీఆర్‌ను ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఐరెన్ లెగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని అభివర్ణించారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి గుండుసున్నా వచ్చిందని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో తాను ఏదో పొడిచానని చెప్పుకున్న కేటీఆర్‌ను కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు ఓడగొట్టారని గుర్తు చేశారు. పిచ్చి ఆలోచనలు మానుకోవాలంటూ కేటిఆర్‌కు ఆయన హితవు పలికారు. నిర్మాణత్మక ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషించాలంటూ బిఆర్ఎస్ నేతలకు సూచించారు. కేసీఆర్‌ను అసెంబ్లీకి తీసుకుని రావాలంటూ కేటీఆర్‌కు తెలిపారు.

## మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు

రేవంత్ రెడ్డి భాషను చూస్తే పిల్లలు నేర్చుకునే పరిస్థితి ఉందని అన్నారు. నేను గుంటూరులో చదువుకుంటే నీకేం బాధరా అని ప్రశ్నించారు. నేను హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్ భాష నేర్చుకున్నా.... నువ్వు కూడా నేర్చుకో అని అన్నారు. నేను గుంటూరులో ఇంటర్ చదువుకున్నా.. నీ అల్లుడు ఆంధ్రోడే కదా అని ప్రశ్నించారు. ఇక చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు అని ఎద్దేవా చేశారు. పాలమూరు ? రంగారెడ్డి డీపీఆర్‌ను వెనక్కి పంపితే ఏం చేస్తున్నావని కేసీఆర్ అడిగారని తెలిపారు. 10 శాతం పనులు పూర్తి చేసి సాగునీరు ఇవ్వాలని అడిగారని పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని అడిగారు.. అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే రేవంత్ రెడ్డికి కోపమొస్తుందని అన్నారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలకు ముందు కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డల పెళ్లికి రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని సోనియాగాంధీ మీద రేవంత్ రెడ్డి ఒట్టువేశాడని తెలిపారు. మహిళలకు రూ.2500 ఇస్తానని ప్రియాంక గాంధీ మీద ఒట్టు వేశాడని గుర్తుచేశారు. ఇవన్నీ ఎగవేసి.. ఇప్పుడు కోటి మంది మహిళలకు కోటీశ్వర్లను చేస్తానంటున్నాడని మండిపడ్డారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలంటే బడ్జెట్ సరిపోతుందా అని ప్రశ్నించారు. బ్యాగులు మోసి జైలుకెళ్లి.. పేమెంట్ కోటాలో ముఖ్యమంత్రి అయ్యాడని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సెటైర్లు వేశారు. ఢిల్లీకి సంచులు మోసి పదవులు కాపాడుకుంటున్నాడని ఆరోపించారు. మహిళలకు ఇస్తానన్న రూ.2500 ఎక్కడపోయాయని అడిగితే నీ గుడ్లు పీకి గోటీలు ఆడుకుంటా అంటున్నాడని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వమంటే నీ లాగుల తొండలు ఇడుస్తా అంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను తిట్టాలనుకుంటే మూడు భాషల్లో పొల్లుపొల్లు తిడతానని స్పష్టం చేశారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి ఇష్టారీతిన మొరుగుతున్నాడని అన్నారు. అమ్మ గీతమ్మ రేవంత్ రెడ్డిని కట్టేయ్.. లేదంటే ఎవరినన్న కరిచేలా ఉన్నాడని విమర్శించారు.

# సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన పార్టీ సిపిఐ...

- బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమాలు
- 100 సంవత్సరాలలో పీడిత ప్రజల పక్షాన నిలిచిన పార్టీ.
- సిపిఐ 100 వసంతాల సందర్భంగా జెండా ఆవిష్కరణలో జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి.





**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 26( ప్రభాత సూర్య ):** భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాడిన పార్టీ సిపిఐ అని ఆ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. బ్రిటిష్ సామ్రాజ్యవాధానికి వ్యతిరేకంగా ఎదురొడ్డి నిలిచిన పార్టీ సిపిఐ అని అన్నారు. ప్రపంచ చరిత్రలోనే ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా 100 సంవత్సరాల పాటు నిలిచిన పార్టీ సిపిఐ అని అన్నారు. పీడిత ప్రజల పక్షాన ఎన్నో సమస్యల పోరాటాలు నిర్వహించి దేశ చరిత్రలో ఎన్నో విజయాలు సాధించిందని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో సిపిఐ పార్టీ పోరాటంతోనే మహత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సాధించామని అన్నారు. కానీ ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం ఆ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ పార్టీ తరపున సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లుగా గెలుపొందిన వారిని మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు గ్రామాలు అభివృద్ధి పథంలో నడిచేలా పనిచేయాలని సూచిం చారు. గ్రామంలోని సమస్యలను పరిష్కరించడంతోపాటు పార్టీ పటిష్టత కోసం కూడా నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య,ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా నాయకులు ఎండి ఇమ్రాన్, చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ,సర్పంచ్ లు ముత్యాల అంజయ్య, కురిమిద్దే వినోద, ఉప సర్పంచ్లు పల్లె మల్లారెడ్డి, రావుల ప్రశాంత్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### చరిత్రపుటల్లో నిలిచిపోయిన

## చరిత గల పార్టీ సిపిఐ

**సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి**



**వేములపల్లి ప్రభాత సూర్య న్యూస్ డిసెంబర్ 26:** స్వతంత్ర ఉద్యమ కాలం నుండి నేటి వరకు అలుపెరుగని పోరాటం చేస్తున్న పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో 101 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలో జండా ఆవిష్కరించి మాట్లాడారు. చరిత్రపుటల్లో నిలిచిపోయిన చరిత గల పార్టీ సిపిఐ అని ప్రజాస్వామ్య పరిరక్షణలో తమ వంతు పాత్ర నిర్వహిస్తూ నేటికీ కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాల తరపున కొట్లాడుతూ ఎన్నో సంస్కరణలకు కారణమైందని కొనియాడారు, 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101 సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా గ్రామ గ్రామాన ఎర్రజెండాను ఆవిష్కరిస్తున్నామని అన్నారు, జనవరి 18న ఖమ్మంలో జరగనున్న భారీ బహిరంగ సభకు కమ్యూనిస్టు వాదులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో వేములపల్లి గ్రామ శాఖ కార్యదర్శి పుట్టల నాగయ్య మండల సహాయ కార్యదర్శి మద్దిరాల వెంకటరెడ్డి, తిమ్మారెడ్డి గూడెం సిపిఐ వార్డు నెంబర్ కత్తుల భిక్షం,నాయకులు బోస్కొ పరమేష్, తర్రి ప్రభాకర్,జిల్లా ధనమ్మ, కదురూ శిరీష, షేక్ అజ్మత్ బాబా జిల్లా యశ్వంత్ రోష సాత్విక్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అట్టేపల్లి పురుషోత్తము శోభారాణి రామ ప్రభు స్వప్నల వివాహ వార్షికోత్సవం..

**అతిరథ మహారధుల అభినందనల వెల్లువ..**



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** మియాపూర్ ప్రగతి ఎన్ క్లేవ్ వాస్తవ్యులు సాయి బాలాజీ ఇన్ఫ్రా సంస్థ అధినేతలు అట్టేపల్లి పురుషోత్తము శోభారాణి, రామ ప్రభు స్వప్నల వివాహ వార్షికోత్సవం ను మియాపూర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుక కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ , మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డి ఎస్ ఆర్ కే ప్రసాద్,బండారు రామచందర్ ముదిరాజ్ , పురుషోత్తం యాదవ్ , సమ్మెట ప్రసాద్ , మహేష్ యాదవ్ , పుట్టా వినయ్ కుమార్ గౌడ్ , బండారు గోపాల్ ముదిరాజ్, మోహన్ ముదిరాజ్, రాజేంద్ర ప్రసాద్ , స్వామి , నాగరాజు , వల్లభనేని సత్యనారాయణ , బాబ్జి , వినయ్ ముదిరాజ్ , ప్రశాంత్, ఉమాదేవి, సత్తి రెడ్డి , రాజశేఖర్, శ్రవణ్ కుమార్, వినోద్, శ్రీకాంత్, సతీష్, లతపాటు స్నేహితులు, శ్రేయోభిలాషులు, సాయి బాలాజీ ఇన్ఫ్రా సంస్థ ఉద్యోగులు, కలిసి దంపతులను శాలువాలతో సత్కరించి, పూల బొకేలను అందించి హృదయ పూర్వక పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. మియాపూర్ విలేజ్ లోని సాయిబాబా ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మియాపూర్ డివిజన్ నుండి డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ప్రసాద్ , ప్రసాద్ ఫౌండేషన్ సభ్యులు భాష, రవి, సురేందర్ , రాంబాబు, మూర్తి, వెంకట్రావు, ఎం ఆర్ కే చౌదరి, వినోద్ చౌదరి, శ్రీకాంత్, పెద్దబాబు ,కమలాకర్ రెడ్డి, అభిజిత్, ప్రసాద్, శేఖర్ నాయుడు, నాని, రామాంజనేయులు, రాము, పవన్ రెడ్డి, బొజ్జ రవికుమార్, సింహాచలం, బాలు తదితరులు అట్టేపల్లి దంపతులకు పెళ్లి రోజు సందర్భంగా వారిని కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం తెలియజేశారు .

## ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచి స్వప్న..



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్26:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం వడ్డేపల్లి గ్రామ సర్పంచి శుక్రవారం మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి స్వప్న మాట్లాడుతూ వడ్డేపల్లి ప్రజలు తనమీద నమ్మకంతో తనను సర్పంచిగా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ గ్రామాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా అన్నారు.గ్రామంలో అంతర్గత రోడ్లు, డ్రైనేజ్ వీధి దీపాలు, సీసీ రోడ్లు, సి సి కెమేరాల ఏర్పాటుకు కృషి చేస్తా అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కావున గ్రామానికి అవసరమైన నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా అన్నారు.గ్రామంలో పెన్షన్ రానివారిని గుర్తించి వారికి పెన్షన్లు ఇప్పించే విధంగా చూస్తా అన్నారు.నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి అవకాశాల కల్పన కోసం కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి కోరుబోయిన విజయకుమార్,వార్డు సభ్యులు ఎం.శ్రీశైలం,ముక్క గల్లా ప్రవీణ్, చింతల్ చెరువు నాగమణి,గుండాల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డు మెంబర్లను సన్మానించిన- గోపి రజక




**ముటకొండూర్, డిసెంబర్ 26(ప్రభాత సూర్య):** ప్రజలు నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను ప్రజాప్రతినిధులుగా నిబద్ధతతో సేవలందించాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జిల్లాలోని పలు గ్రామాల్లో సర్పంచ్, ఉప సర్పంచ్ ,వార్డు మెంబర్ లుగా ఎన్నికైన రజక సంఘం నాయకులను శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా, ముటకొండూర్ మండలం వల్టూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం జిల్లా యూత్ అధ్యక్షులు గట్టికొప్పుల నవీన్ అధ్యక్షతన ముఖ్యఅతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, మాజీ సర్పంచ్ నెమ్మాని సుబ్రహ్మణ్యం , జిల్లా అధ్యక్షులు జూపల్లి నాగేష్ హాజరై నూతన ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించి అభినందించారు. వల్టూర్ సర్పంచ్ గా గట్టికొప్పుల సరిత -మచ్చేంధర్ ,మొరిపిరాల గ్రామ సర్పంచ్ గా అంబోజు ధనమ్మ-శంకరయ్య.వల్టూర్ గ్రామ వార్డు మెంబర్లు గట్టికొప్పుల మేఘన - మహేందర్ ,గట్టికొప్పుల యాదలక్ష్మీ-మచ్చేంధర్ ,.గట్టికొప్పుల దివ్య - (శ్రీరాం కో- ఆప్షన్ మెంబర్) , బస్వపూరం గ్రామ వార్డు మెంబర్ ముదిగొండ హేమలత -జమ్మయ్య . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎలిమినేటి వెంకటేష్, మరిపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బొల్లారం జహాంగీర్,జిల్లా సంయుక్త కార్యదర్శి జూపల్లి నర్సిములు, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి అంజయ్య , జిల్లా నాయకులు గొలనుకొండ పాండు,కాంబోజు నాగరాజు ,జి.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ శాఖ మంత్రికి కార్మిక సమస్యలపై వినతి పత్రం అందజేసిన - రాష్ట్ర అధ్యక్షులు బడే సాబ్



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 26(ప్రభాత సూర్య):** తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ని జూబ్లీహిల్స్, హైదరాబాద్ లోని వారి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ తురక కాశ కార్మికుల సమస్యలపై రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్ మర్యాదపూర్వకంగా కలిశారు. గత సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మైనార్టీ స్టోన్ కట్టర్స్ కార్మికులకు హ్యాండ్ గ్రైండర్, మిషన్లు, జనరేటర్లుజి అందజేస్తామని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కోత్వాల్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే, గత బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం వల్ల ఈ పథకం అమలుకాకపోయిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు %-% షేక్ అబ్దుల్ రహీం, భువనగిరి జిల్లా అధ్యక్షులు షేక్ కరీం, మెడ్చల్ జిల్లా అధ్యక్షులు షేక్ మౌలానా, రహీం షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సలహాదారుడు వేంనరేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కల ఐలయ్య యాదవ్



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 26(ప్రభాత సూర్య):** ముఖ్యమంత్రి సలహాదారు లు వేం నరేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కల ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం నరేందర్ రెడ్డిని కలిసి పుష్పగుచ్చాలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తుందని, రాష్ట్రం మరింత ప్రగతి పథంలో పయనించనుందని ఆశా భావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. నరేందర్ రెడ్డి ని కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు నెట్టు శ్రీకాంత్, కరెంటోతు గోపి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి వేడుకలు

## ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం





**కూకట్ పల్లి, డిసెంబర్ 26 (ప్రభాత సూర్య) :** కూకట్ పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మోటేపల్లి భరత్ కుమార్ ఆధ్వర్యంలో స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి వేడుకలు టెంపుల్ బస్ స్టాప్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం నాయకులు దాదె వెంకట్ పటేల్, ఇప్ప రాకేష్ పటేల్, పంతం వెంకటేష్ పటేల్, కుల్ల రాజు పటేల్ హాజరై రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వీరితో పాటు పగడాల వెంకటేష్, శ్యామ్, పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు, కళాకారులు, సామాజిక కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా సామాన్య ప్రజల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడిన ధీర నాయకుడని కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నేతగా రంగా గుర్తింపు పొందారని తెలిపారు. పేదలు, బడుగు వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఆయన చేసిన సేవలు నేటికీ స్ఫూర్తినిస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం కూకట్ పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మోటేపల్లి భరత్ కుమార్ మాట్లాడుతూ వంగవీటి మోహన్ రంగా త్యాగం, సేవాభావం, ప్రజల పట్ల ఆయనకు ఉన్న అపార నిబద్ధతను నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. రంగా ఆశయాలు, సిద్ధాంతాలు నేటి యువతకు మార్గదర్శకం గా నిలుస్తాయని, ఆయన చూపిన ధైర్యం, సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. అలాగే రంగా ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కాపు వెల్ఫేర్ అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని, సమాజంలో ఐక్యత, న్యా యం, సమానత్వం కోసం తాము ఎప్పుడూ ముందుం టామని అసోసియేషన్ నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాపు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం ప్రతినిధు లు, స్థానిక నాయకులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగా కి ఘనంగా నివాళులు అర్పించారు.

# కమ్యూనిస్టు యోధుడు కేవల్ కిషన్ స్ఫూర్తితో ఉద్యమాలు చేస్తాం

## కేవల్ కిషన్ వర్ధంతి సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు




**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 26 :** కమ్యూనిస్టు యోధుడు తొలి తరం కమ్యూనిస్ట్ నేత కామ్రేడ్ కేవల్ కిషన్ స్ఫూర్తితో జిల్లాలో ఉద్యమాలు చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములుగారు అన్నారు.నేడు సంగారెడ్డి కేకే భవన్ లో జరిగిన 65 వ వర్ధంతి కార్యక్రమం లో ముఖ్య అతిధి గా పాల్గొని మాట్లాడుతూ వెనుకబడిన మెదక్ జిల్లా బాగుకోసం తెలంగాణసాయుధపోరాటం జరిగిన నాటి కాలంలో భూస్వాములకు, జమీందారులకు, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా నిలబడి నిరాటకంగా పోరాడిన యోధుడు కా? కేవల్ కిషన్ అన్నారు.1922 మే 10న చిన్నశంకరంపేట మండలం తుర్కల మాందాపూర్ గ్రామంలో కేవల్ నారాయణ-మున్నాభాయి దంపతులకు జన్మించిన కేవల్ కిషన్ చిన్న తనంలో మెదక్ లోనే ఉంటూ విద్యాభ్యాసం చేశారు. ఉన్నత చదువులకై హైదరాబాద్కు వెళ్ళి అక్కడ చదువుతున్న రోజుల్లోనే కమ్యూనిస్టు ఉద్యమకారులతో పరిచయాలు అయ్యాయి. డిగ్రీలో టాపర్గా నిలిచి తహశీల్దార్ ఉద్యోగం వచ్చినా వదిలి తన ప్రయాణాన్ని ప్రజా ఉద్యమాల వైపు మళ్ళించారు.మెదక్ కేంద్రంగా దానికి అనుకోని ఉన్న నేటి చిన్నశంకరంపేట, మెదక్, రామాయంపేట మండలాలలో ఉద్యమాన్ని నడిపిన యోధుడు. భూపోరాటాలకు ఊపిరి ఊది భూములను స్వాధీనం చేసుకోవాలని పేదలకు పిలుపునిచ్చి గ్రామగ్రామాన చైతన్యం రగిలించిన పోరాట నేత కాంఎం కేవల్ కిషన్. దళితులు, కూలీనాలి చేసుకునే వారిని చేరదీసి సామాజిక వివక్షకు వ్యతిరేకంగా సమర శంఖం పూరించిన మహనీయుడు. తన వాటాగా వచ్చిన స్వంత ఆస్థి 200 ఎకరాల భూమిని పేదలకు పంచిన అమరజీవి, త్యాగశీలి కా? కేవల్ కిషన్ నేడు మెదక్ డిగ్రీకాలేజ్ మరియు అనేక ప్రభుత్వ కార్యాలయాలు ఈ భూమిలోనే నిర్మించబడి ఉన్నవి. మెదక్ అసెంబ్లీ స్థానాకి పోటీ చేసి స్వల్పతేడాతో ఓడిపోవడం జరిగింది. అయినప్పటికి తన చివరి రక్తం బొట్టువరకు ప్రజల సేవలోనే గడిపిన కేవల్ కిషన్ 1960 డిసెంబర్ 26న చిన్న శంకరంపేట మండలం పోలంపల్లి దగ్గర రాత్రి 11:30గం?లకు రోడ్డు ప్రమాధంలో మరణించారు. కేవల్ కిషన్ రోడ్డు ప్రమాధంలో మరణించాడా? లేకా భూస్వాముల కుట్రలకు బలయ్యాడా? అని నేటికి ప్రజలకు తెలుసుకోలేని సమస్యగానే పాలకులు మిగిలించారు. కేవల్ కిషన్ నడిచిన దారిలో, ఆ మహనీయుడు వదిలిన కర్తవ్యాలను నిర్వర్తించే భాధ్యతను ముందుకు తీసుకెళ్తూ ఆయన ఆశయ సాధనకు అంకితమవుదామన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, రాష్ట్ర నాయకులు మల్లి కార్జున్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి మల్లేశం, సాయిలు,రాజయ్య, మాణిక్, నాయకులు పాండు రంగారెడ్డి, ప్రవీన్, యాదగిరి మహిపాల్ తదితరులు పాల్గొన్నారు..

# ఆకట్టుకున్న కథక్ నృత్య ప్రదర్శన....

**మాదాపూర్ ప్రభాత సూర్య :** శిల్పారామం మాదాపూర్ లో అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ సందర్బంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శకులను ఆకట్టుకుంటున్నవి. బనారసీ, అజ్రాక్, కోట, పటోళ్ల, దుపియాన్, మైసూర్ సిల్క్, మంగళగిరి, వేంకటగిరి, పెన్ కలంకారీ, పోచంపల్లి, గద్వాల్, గొల్లభామ, మొదలైన చేనేత చీరలు మహిళలను ఆకట్టుకుంటున్నవి. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం శ్రీ రాఘవరాజ్ భట్ శిష్య బృందం చే కథక్ నృత్య ప్రదర్శన ఎంతగవు అలరించింది. ఆస్ట్రేలియా నుండి విచ్చేసిన కూచిపూడి నృత్య కళాకారిణి శ్రీమతి శ్రావణి తెన్నేటి మరియు వారి శిష్య బృందం దుబాయ్ నుండి విచ్చేసి నృత్య ప్రదర్శన ఇచ్చారు. సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ తంజావూర్ వారు పంపించిన హర్యానా రాష్ట్రానికి చెందిన ఘుమార్ నృత్యం శ్రీ నాగేంద్ర శర్మ బృందం ఎంతగానో అలరించింది.





# అమ్మపాలెం గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టాలి

## వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, తంబూరి దయాకర్ రెడ్డి

**ఖమ్మం(సూర్య ప్రతినిధి ):** అమ్మపాలేం గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టాలని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి తంబూరి దయాకర్ రెడ్డి అన్నారు.కొణిజర్ల మండలం అమ్మపాలెం సర్పంచ్ గా షేక్ గాలిబ్ పాషా ఘన విజయం సాధించిన నేపథ్యంలో శుక్రవారం గ్రామం లో ధర్గాలో మొక్కులు చెల్లించుకున్నారు.ఈ వేడుకకు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, తంబూరి దయాకర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మపాలెం గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో సహకారం అందిస్తామని తెలిపారు.వారు ఇరువురు సర్పంచ్ గాలిబ్ పాషా కు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్రా శ్రీనివాసరావు కోసూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన: ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్26:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం లోనీ ఎస్సీ కాలనీలలో ఎస్పీ ఆర్ గ్రాంటు ద్వారా మంజూరైన సి సి రోడ్డు పనులకు శుక్రవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి శంకు స్థాపనలు చేశారు. నస్తీపూర్,నాగారం,వడ్డేపల్లి,మంగాపూర్,తుర్కల ఖానాపూర్,రొయ్యపల్లి, షేర్ కంపల్లి, అక్కువంచ గూడ, ఎల్లమ్మ గూడెం, రేండ్ల గూడెం,కోడిప్యాక,తదితర గ్రామాలలో ఎస్సీ కాలనీలకు సి సి రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింలు, పార్టీ మండల అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, టిఆర్ఎస్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శివశంకరరావు, దౌల్తాబాద్ ఉప సర్పంచ్ శేఖర్ గౌడ్, ప్రభు గౌడ్, సాజిద్, అజ్జు, అంబాటి అర్జున్, నాగారం అర్జున్, షేరా?న్పల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, తలారి నరసింహులు, నస్తీపూర్ సర్పంచి ప్రమీల సాయిలు, ఉప సర్పంచి మహేందర్,బి ఆర్ ఎస్ నాయకులు మధుసూదన్,జిల్లా నాయకులు,ముచ్చర్ల సర్పంచి యాదగిరి,నాయకులు వీరేందర్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ లేబర్ బోర్డు చైర్మన్ దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు..

## పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్26:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం మంగాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మాజీ లేబర్ బోర్డు చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఉమ్మణ్ణగారి దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పాల్గొని కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించారు.జన్మదినం సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్,మాజీ జెడ్పీ కోప్షన్ సభ్యులు మన్సూర్, మాజీ ఎంపీ పి వావిలాల నర్సింలు, హత్నూర మండల యువజన విభాగం అధ్యక్షుడు తుమ్మల పల్లి కిషోర్,దౌల్తాబాద్ ఉప సర్పంచి పటేల్ శేఖర్ గౌడ్, అజ్జు,అంబటి అర్జున్,శివ శంకర్ రావు,ఇబ్రాహీం, సాజిద్,తదితరులు పాల్గొన్నారు.

# హిందులపై జరుగుతున్న దాడులను అరికట్టాలనీ శాంతి ర్యాలీ

## మా సహనాన్ని పరీక్షంచ వద్దు




**మియాపూర్ ప్రభాత సూర్య:** బంగ్లాదేశ్ లో హిందులపై జరుగుతున్న దాడులను అరికట్టాలనీ కోరారుతు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల మియాపూర్ డివిజన్ పరిధిలోనీ హెచ్ఎంటి కమ్యూనిటీ హాల్ నుండి వెదిరి టౌన్షిప్, వాణి నగర్ రేణుక ఎల్లమ్మ టెంపుల్ వరకు బిజెపి సీనియర్ నాయకులు,, భజరంగ్ దళ్, ఆర్ ఎస్ ఎస్, విహెచ్ పి నాయకులు,, కాలని వాసులు, ప్రజలు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మియాపూర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా హిందువులపై దాడులు పెరిగిపోతున్నాయని, మా మంచి తనాన్ని అలుసుగా తీసుకోకూడదని విజ్ఞప్తి చేశారు. హిందువులు తలుచుకుంటే ప్రపంచంలో ఏ శక్తి మమ్మల్ని ఆపలేదని అంతవరకు తెచ్చుకోకూడదని హెచ్చరించారు. బంగ్లాదేశ్ లాంటి క్రూరత్వం లాంటి దేశాలు మరికొన్ని ఉన్నాయని, అవన్నీ తమ పద్ధతులు మార్చుకోవాలని వారికి హెచ్చరికలు జారీచేస్తున్నామని తెలిపారు. ప్రపంచం మొత్తం టెక్నాలజీ వైపు పరుగులు పెడుతుంటే దాని పై దృష్టి పెట్టకుండా అమాయకులైన హిందువులపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

# యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ కేలండర్ ఆవిష్కరణ..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** సమాజ హితాన్ని లక్ష్యంగా చేసుకుని నిరంతరం సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల దగ్గరైన యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను వ్యవసాయం, మార్కెటింగ్, సహకారం , చేనేత , టెక్స్టైల్స్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి. జగదీశ్వర్ గౌడ్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బండి రమేష్ లు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజం కోసం నిస్వార్థంగా సేవలందిస్తూ సామాజిక సేవలో ఎల్లప్పుడూ ముందుండే ట్రస్ట్‌గా యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ నిలుస్తోందని ప్రశంసించారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ తుమ్మల నాగేశ్వరరావు, బండి రమేష్ , జగదీశ్వర్ గౌడ్ లని శాలువాలతో సత్కరించి గౌరవించారు. అనంతరం యలమంచి ఉదయ్ కిరణ్ ని వారు శాలువా లతో సత్కరించారు. ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ, ట్రస్ట్ ద్వారా మియాపూర్ డివిజన్ పరిధిలో చేపట్టిన విస్తృత సేవా కార్యక్రమాలను గుర్తు చేశారు. వాటిలో వేసవి కాలంలో చలివేంద్రాల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, జియోమెట్రీ బాక్సుల పంపిణీ, వృద్ధాశ్రమాల్లో పండ్ల పంపిణీ, ఉచిత వైద్య పరీక్షలు, వైద్యుల సలహాలు, మందులతో కూడిన మెగా మెడికల్ హెల్త్ క్యాంపులు, అనాథాశ్రమాల్లో పోషకాహార భోజన పంపిణీ, దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా వస్తువుల పంపిణీ, దివ్యాంగులకు ఆహారం పుస్తకాల పంపిణీ, యువతలో క్రీడలను ప్రోత్సహించేం దుకు క్రీడా అవార్డుల ప్రదానం, వాలీబాల్ కిట్లు, క్యారమ్ బోర్డులు వంటి ఆట సామగ్రి పంపిణీ, పేదలకు ఉచిత మందుల పంపిణీ, పేద కుటుంబాలకు బెడ్‌షీట్ల పంపిణీ, ఉచిత కంటి పరీక్షా శిబిరాలు ,నిపుణుల సలహాలు, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు పాఠశాల ఫీజు సహాయం, సామాజిక అవగాహన మరియు సమాజ ఐక్యత కోసం క్యాలెండర్ పంపిణీ, మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిభావంతమైన మహిళల సన్మానం, గ్రేస్ అనాథాశ్రమంలో అన్నదానం, జిహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులు, ఫ్రంట్‌లైన్ సిబ్బందికి ఆహార పంపిణీ, ప్రతి సంవత్సరం కొనసాగించే వేసవి చలివేంద్రాల కార్యక్రమం, వెనుకబడిన ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ వంటి అనేక సేవా కార్యక్రమాలు ఉన్నాయని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. సామాజిక సేవ రంగంలో ఆయన చేస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా యలమంచి ఉదయ్ కిరణ్ కి ఇప్పటికే పలు ప్రతిష్టాత్మక పురస్కారాలు లభించాయి. అందులో జి హెచ్ పి యు సంస్థ ద్వారా "సేవా రత్న జాతీయ అవార్డు ఉత్తమ సామాజిక సేవకు", సామాజిక సేవ రంగంలో గౌరవ డాక్టరేట్, ప్రెస్ వింగ్స్ క్లబ్ నుండి "బెస్ట్ అచీవ్‌మెంట్ అవార్డు", అలాగే విశ్వ ఆర్ట్స్, మన కళాక్షేత్రం ద్వారా ప్రదానం చేసిన "డా. ఏ.పీ.జే. అబ్దుల్ కలాం జాతీయ సేవా రత్న పురస్కారం" ముఖ్యమైనవిగా నిలుస్తున్నాయి. ఇవి ఆయన సేవా ప్రయాణానికి జాతీయ స్థాయిలో లభించిన గౌరవంగా పేర్కొన్నారు. సామాజిక కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొంటున్నందుకు యలమంచి ఉదయ్ కిరణ్ ని నాయకులు అభినందించారు. యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, టీమ్ శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అలాగే నాయకులు బొడ్డు రవి, కలగర శ్రీనివాస్, ప్రసాద్, రత్నాకర్, బిక్కసాని నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు అలపాటి శివాజీ , కరివేద వెంకటేశ్వర రావు , శ్రీకాంత్, జి.వి. రావు ,మన్నేపల్లి సాంబశివరావు, రావిపాటి వెంకటేశ్వర రావు, కోటేశ్వర రావు, మిరియాల ప్రీతమ్, వేణు, కనిగంటి ప్రభాకర్ రావు , రాజు, వురిటి వెంకటరావు, కావూరి ప్రసాద్, సాయి తులసి, కృష్ణ పటేల్, రాంచందర్, ఇంద్రనాథ్, శరత్, రమేష్, అశోక్, నాని, కృష్ణ, వంశీ, వాసు, చలసాని భరత్, శ్రీలత, రత్నాచారి, గోపీ, రాజేష్, సాయి నిఖిల్, సతీష్, ప్రవీణ్, వినోద్, మహమ్మద్, వినయ్ తదితర యువ నాయకులు పాల్గొని తమ సమిష్టి కృషితో కార్యక్రమాన్ని ఘన విజయంగా నిలిపారు అని తెలిపారు.





## కెటిఆర్ సమక్షంలో పలువురు బిఆర్ఎస్‌లో చేరిక

**గజ్వేల్, ప్రభాత సూర్య :** పంచాయతీ ఎన్నికల ఫలితాలతో జోరందుకున్న బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు పెరిగాయి. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎర్రవల్లిలోని నివాసంలో శుక్రవారం వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో 150 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గులాబీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారిని కేటీఆర్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కోకాపేట గౌడ భవనం నిర్మించాలి

### మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గౌడ కులస్తుల కోసం కోకాపేటలో 5 కోట్ల రూపాయలతో కేటాయించిన 5 ఎకరాల స్థలంలో ప్రభుత్వం వెంటనే గౌడ భవనాన్ని నిర్మించాలని మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోపా)ఆధ్వర్యంలో గోపా స్వర్ణోత్సవాలను కాచిగూడ మున్నూరుకాపు సంఘం మ్యాడం అంజయ్య హాల్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్, పీసీసీ అధ్యక్షుడు మహేకుమార్‌గౌడ్, శాషనమండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్, జస్టిస్ ఈశ్వరయ్య హాజరయ్యారు. అనంతరం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో వైన్ షాపులలో 10 శాతం రిజర్వేషన్లు కేటాయించామన్నారు. కులవృత్తి ఆత్మగౌరవం పెంపొందించడం కోసం ట్యాంక్ బండ్‌పై నీరా కేఫ్‌ను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం వీటిని పట్టించుకోక పోవడంతో మరుగున పడుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మిసీ కమిషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, చక్రవర్తి, అంబాల నారాయణగౌడ్, కిషోర్‌గౌడ్, ప్లలె రవి, బాల్‌రాజుగౌడ్, జీవోపీఏ బండి సాయన్నగౌడ్, ప్రధాన కార్యదర్శి జివి శ్రీనివాస్‌గౌడ్, రఘునాథ్‌గౌడ్, రామ్మోహన్‌గౌడ్, మీరయ్యగౌడ్, శారద గౌడ్, ఎన్.రమేశ్‌గౌడ్, మహేశ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.




# జిహెచ్ఎంసి పునర్విభజన పక్రియను పూర్తి

### డీలిమిటేషన్‌కు తుది నోటిఫికేషన్‌ను విడుదల

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పాలనా యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత కీలకమైన పునర్విభజన పక్రియను పూర్తి చేసింది. పెరుగుతున్న నగర జనాభాకు అనుగుణంగా పౌర సేవలను వేగవంతం చేసే ఉద్దేశంతో జిహెచ్ఎంసి డీలిమిటేషన్‌కు సంబంధించి ప్రభుత్వం తుది నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నూతన సంస్కరణల ప్రకారం భాగ్యనగరంలో ప్రస్తుతం ఉన్న 150 డివిజన్ల సంఖ్యను ఏకంగా 300కు పెంచుతూ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. కేవలం డివిజన్ల సంఖ్యనే కాకుండా, పాలనా సౌలభ్యం కోసం ప్రస్తుతం ఉన్న 6 జోన్లను 12కు , 30 సర్కిళ్లను 60కి పెంచుతున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ మార్పుల వల్ల ఉప్పల్, కుత్బుల్లాపూర్, మల్కాజగిరి, శంషాబాద్, గోల్కొండ , రాజేంద్రనగర్ ప్రాంతాలు కొత్త జోన్లుగా ఏర్పడ్డాయి. ఈ పక్రియలో భాగంగా వార్డు స్థాయి కార్యాలయాల్లో కొత్త సర్కిల్ కార్యాలయాలు, ప్రస్తుత సర్కిల్ కార్యాలయాల్లో జోనల్ కార్యాలయాలు ఏర్పాటు కానున్నాయి. ఈ పునర్విభజన పక్రియ అత్యంత పారదర్శకంగా సాగిందని, ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాత ప్రజల నుండి సుమారు 6,000కు పైగా అభ్యంతరాలు రాగా, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే ఈ తుది నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. నూతనంగా ఏర్పాటైన 12 జోన్లకు పాలనా సారథులుగా ప్రభుత్వం సమర్థులైన అధికారులను కమిషనర్లుగా నియమించింది. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌గా హేమంత్ సహదేవరావు, కూకట్‌పల్లికి అపూర్వ చౌహాన్, కుత్బుల్లాపూర్‌కు సందీప్ సుల్తానియా బాధ్యతలు స్వీకరించనున్నారు. అదేవిధంగా చార్మినార్ జోన్‌కు ఎస్. శ్రీనివాస్ రెడ్డి, మల్కాజగిరికి సంచిత్ గంగ్వార్, ఎల్బీ నగర్‌కు హేమంత్ కేశవ్ పాటిల్ నియమితులయ్యారు. ఉప్పల్ జోనల్ కమిషనర్‌గా రాధిక గుప్త, సికింద్రాబాద్‌కు రవికిరణ్ , గోల్కొండ జోన్‌కు ముకుంద రెడ్డిలను కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విప్లవాత్మక మార్పుల ద్వారా నగర పాలన నేరుగా ప్రజల ముంగిటకే వెళ్తుందని, మౌలిక సదుపాయాల కల్పన ,ల పరిష్కారంలో గతంలో ఎన్నడూ లేని విధంగా వేగం పుంజుకుంటుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




## కొత్తగా ఏర్పాటు చేసిన సర్కిల్ కార్యాల పై అభ్యంతరం చేసిన రవికుమార్ యాదవ్ ..

### కొత్తగా ఏర్పాటు చేసిన సర్కిల్ కార్యాలు ప్రజలకి అందుబాటులో ఉండాలీ...



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి మండల రెవెన్యూ పరిధిలోకి వచ్చే మాదాపూర్, అంజయ్య నగర్, హైటెక్ సిటీ, ఇజ్జత్ నగర్, మాతృ శ్రీ నగర్, మయూరి నగర్ ప్రాంతాలను కూకట్ పల్లి జోనల్ పరిధిలోకి ఏ అంశాలను పరిగణనలోకి తీసుకుని కలిపారో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది అని బీజేపి శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటిస్టెడ్ ఎమ్మెల్యే, ఇంచార్జి రవికుమార్ యాదవ్ అభ్యంతరాలను వ్యక్తం చేశారు. గతంలో ఓ.ఆర్.ఆర్. లోపలివైపు ఉన్న ప్రాంతాలను జీహెచ్ఎంసీ పరిధిలోకి తీసుకువచ్చి 300 డివిజన్ల గా విభజించారు. ఈ విభజన సరిగా జరగలేదని పలు అభ్యంతరాలను తెలుపుతూ అధికారులకు వినతి పత్రాలు అందజేయటం జరిగింది. పలు సవరణలను చేస్తూ వాటితో పాటు నిన్న 25/12/2025 న రాష్ట్ర ప్రభుత్వం 12 జోన్లు,60 సర్కిళ్లు గా విభజించి,300 డివిజన్లు ఏ సర్కిళ్లకు కేటాయించారో గెజిట్ రిలీజ్ చేయడం జరిగింది. ఈ విభజించే క్రమంలో శేరిలింగంపల్లి జోనల్ పరిదిలో ఎన్నో ఏళ్లుగా ఉన్న మాదాపూర్, అంజయ్య నగర్, హైటెక్ సిటీ. ఇజ్జత్ నగర్, మాతృ శ్రీ నగర్, మయూరి నగర్ ప్రాంతాలను కూకట్ పల్లి జోనల్ పరిధిలోకి మార్చడం జరిగింది, ఈ విభజన ఏ ప్రాతిపదికన చేశారో ప్రజలకు అర్థం కాక అయోమయ పరిస్థితుల్లో ఉన్నారు, ఎందుకంటే ఆ ప్రాంతాలు శేరిలింగంపల్లి మండల రెవెన్యూ పరిధిలోకి వస్తాయి. ఇప్పుడు ప్రజలు రెవెన్యూ పరమైన సమస్యలకు శేరిలింగంపల్లి, జీహెచ్ఎంసీ సమస్యలకు కూకట్పల్లి వెళ్లాల్సిన పరిస్తితి, ఏ విధంగా చూసుకున్న ఈ విభజన సరైనది కాదు, కావున అధికారులు పైన పేర్కొన్న విషయాలను దృష్టిలో ఉంచుకుని మాదాపూర్, అంజయ్య నగర్, హైటెక్ సిటీ, ఇజ్జత్ నగర్, మాతృ శ్రీ నగర్, మయూరి నగర్ ప్రాంతాలను శేరిలింగంపల్లి జోనల్ పరిధిలోనే కొనసాగించాలని, అలాగే మాదాపూర్ సర్కిల్ కార్యాలయం ఒక వైపు కాకుండా ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా మధ్యలో ఏర్పాటు చేయాలని ప్రజల తరపున కోరుతున్నాము అని ఆయన తెలిపారు.

## అనాసాగరం గ్రామం అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలి

### పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి




**ఖమ్మం(సూర్య ప్రతినిధి):** అనాసాగరం గ్రామం అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. నేలకొండపల్లి మండలం అనాసాగరం గ్రామంలో నూతనంగా సర్పంచ్ గా ఉప సర్పంచ్ గా ఎన్నికైన బొడ్డు రాంబాబు షేక్ మదర్ సాహెబ్ లు నిన్న ఖమ్మం లో పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసమస్యలు పరిష్కరిస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేసి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెలికాం అడ్వైజర్ మెంబెర్ షేక్ ఇమామ్ బాయ్ అనాసాగరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి వెంకట నారాయణ బొడ్డు మధు తదితరులు పాల్గొన్నారు.

## పాలనలో సీఎం రేవంత్ రెడ్డి ఫెయిల్

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాత సూర్య :** పాలనలో సీఎం రేవంత్ రెడ్డి ఫెయిల్ అయ్యారని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి మాటలను కాంగ్రెస్ నాయకులే వెక్కిరిస్తున్నారని, కనుకనే ఆ పార్టీలో భవిష్యత్ లేదని కేసీఆర్ చేసిన అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయిందని, రాబోయే రోజుల్లో ఆ పార్టీ ఖాళీ అవ్వడం ఖాయమని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ చతికిల పడ్డదని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన 3వ వార్డు మాజీ కౌన్సిలర్ పిల్లలమర్రి శారద నారాయణ, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు బానోత్ రాజునాయక్ మాజీ ఎమ్మెల్యే గండ్ర, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న హరీశ్ రావు

**సంగారెడ్డి, ప్రభాత సూర్య :** మాజీ మంత్రి హరీశ్ రావుమరోసారి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. వివరాల్లోకి వెళ్తే.. సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం సజ్జాపూర్ గ్రామానికి చెందిన బేగరి రాములును గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తమకు ఓటు వేయలేదనే ద్వేషంతో సర్పంచ్, ఆమె కుమారుడు ప్రసాద్ రెడ్డి రాములుకు చెందిన ఇంటిని జేసీబీతో ఈ నెల23వ తేదీన కూల్చివేశారు. దీంతో తమకు న్యాయం చేయాలని బాధితుడు హరీశ్ రావుతో మొరపెట్టుకున్నారు. స్పందించిన హరీశ్ రావు తనవంతుగా లక్ష రూపాయలను అందజేస్తాని హామీ ఇచ్చారు. కాగా, హరీశ్ రావు అందదించిన నగదును లక్ష రూపాయల నగదును శుక్రవారం జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు చేతుల మీద అందజేశారు. బాధిత కుటుంబానికి బీఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# వివాహితకు వేధింపులు

## వ్యక్తిని చెప్పులతో కొడుతూ పోలీసులకు అప్పగింత

నిజామాబాద్,డిసెంబర్ 26(ఆర్ఎన్ఎ):వివాహితను వేధిస్తున్న కాంగ్రెస్ నాయకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. బాన్సువాడలో ఓ మహిళను ఏనుగు రవీందర్ రెడ్డి ప్రధాన అనుచరుడైన దేవేందర్ రెడ్డి కొంతకాలంగా వేధింపులకు గురిచేస్తున్నాడు. ఈ విషయం సదరు మహిళ ఆమె భర్తకు చెప్పడంతో దేవేందర్ రెడ్డికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ క్రమంలో దేవేందర్ రెడ్డిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీతో పాటు లైంగిక వేధింపుల కేసు నమోదు చేశారు. బాన్సువాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో పనిచేస్తున్న మహిలను దేవేందర్‌రెడ్డి వేధింపులకు గురిచేస్తున్నాడు. నెలరోజులుగా దేవేందర్‌రెడ్డి వేధింపులు భరించలేక సదరు మహిళ తన భర్తకు విషయం చెప్పింది. గురువారం కూడా మహిళను దేవేందర్‌రెడ్డి వేధిస్తుండగా ఆమె భర్త అక్కడికి చేరుకొని అతడిని పట్టుకున్నాడు. తీవ్ర ఆగ్రహం చెందిన ఆయన దేవేందర్‌రెడ్డిని దవాఖాన నుంచి నడిరోడ్డుపై చెప్పులతో కొడుతూ పోలీసు స్టేషన్ వరకు తీసుకెళ్లి, పోలీసులకు అప్పగించాడు. బాధితురాలిని, ఆమె భర్తను కాంగ్రెస్ నాయకుడు బుజ్జగించే ప్రయత్నం చేసినా ఫలితంలేకపోయింది. సాయంత్రం బాధిత కుటుంబ సభ్యులు పోలీసుస్టేషన్‌కు వెళ్లినట్టు సమాచారం.

# సీనియర్ సిటీజేన్లు, పెన్షనర్లు సమాజ మార్గదర్శకులు

## జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల: :సీనియర్ సిటీజేన్లు,పెన్షనర్లు సమాజానికి మార్గదర్శకులని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎమ్.సంజయ్ కుమార్ అన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ రూపొందించిన 2026 డైరీలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హరి అశోక్ కుమార్ కోరిన సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ సమస్యల పరిష్కారం,సంక్షేమం కోసం వారి సంఘాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,అసంఘాల ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథము, పి.సి.హన్మంతరెడ్డి,వెల్ముల ప్రకాష్ రావు తదితరులు చేస్తున్న సేవలను అభినందించారు. సీనియర్ సిటీజేన్స్ ,పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ సీనియర్ సిటీజేన్స్ కోసం ప్రత్యేక సంక్షేమ శాఖ ఏర్పాటు చేయాలని,జిల్లా కేంద్రంలో ఒక ఎకరం ప్రభుత్వ స్థలాన్ని సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా భవనం కోసం కేటాయించాలని,నిర్మాణంకు నిధులు మంజూరు చేయించాలని,2024 ఏప్రిల్ నుంచి రిటైర్మెంట్ అయిన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు,ఉపాధ్యాయులకు పెన్షనరీ ప్రయోజనాలు వెంటనే చెల్లింపు జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,పెన్షనర్స్ జిల్లా సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథము,సీనియర్ సిటీజేన్స్ ,పెన్షనర్ల నాయకులు పూసాల అశోక్ రావు,కే.సత్యన్నారాయణ, వెలముల ప్రకాశ్ రావు,సిగిరి తిరుపతి, ఎమ్.డి.యాకూబ్,మానాల కిషన్,కట్ట గంగాధర్,కందుకూరి సత్యనారాయణ,ఎండి.ఏక్బాల్,సయ్యద్ యూసుఫ్,బి.రాజేశ్వర్,నాయిని సంజీవ రావు, విఠల్,పబ్బా శివానందం,వొజ్జల బుచ్చి రెడ్డి,జిల్లా,డివిజన్ల,మండలాల సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వేయిస్తంభాల గుడిని సందర్శించిన అడ్వకేట్ జనరల్

హనుమకొండ,డిసెంబర్ 26: చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరస్వామి దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వారి సతీమణి బంధువులతో కలిసి సందర్శించారు. వారికి ఆలయమర్యాదలతో స్వాగతం పలికి ఉత్తిష్టగణపతికి దర్శనం అనంతరం రుద్రేశ్వరస్వామికి వారి గోత్రనామాలులతో లఘు రుద్రాభిషేకం నిర్వర్తింపజేసి ఆలయ నాట్యమండపంలో ఆలయ కార్యనిర్వహణాధికారి డి.అనిల్‌కుమార్ తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. వేదఆశీర్వచనం నిర్వర్తించి ఆలయప్రాశిస్తాన్ని ఆలయ ప్రధానార్చకుడు గంగు ఉపేందర్‌శర్మ వారికి వివరించారు.

సూర్య, విష్ణు ఆలయాల చరిత్ర నాట్యమండపం, స్తంభాలపై వెంట్రుక పట్టే అటువంటి రంధ్రాలు, జిట్టెడు ఆంజనేయస్వామి, తలకిందులచాప తలకిందుల మనిషి, అష్టదిక్పాలకులు గాయత్రిమాత, కళ్యాణమండపం విశేషాలను వారికి వివరించారు. వారు అద్భుతమైన శిల్పకళా అని తెలంగాణ రాష్ట్రంలో ఉండడం మనకు గర్వకారణ మన్నారు. కాకతీయులు భారత సంస్కృతిని సాంప్రదాయాన్ని ప్రతిబింబించేవిధంగా అద్భుత శిల్పకలని అందించారని ఆయన పేర్కొన్నారు. వారసత్వ సంపదలను సమాజం కాపాడుకోవాలన్నారు.

# కంపెనీలో మేనేజర్‌పై గ్యాంగ్‌రేప్

## కంపెనీ సీఈవోతో పాటు మరో ఇద్దరి అరెస్టు

జైపూర్,డిసెంబర్ 26: రాజస్థాన్‌లోని ఓ కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్న మహిళ గ్యాంగ్ రేప్‌కు గురైంది. ఈ ఘటన ఉదయ్‌పూర్‌లో జరిగింది. ఆ కేసుతో లింకున్న ప్రైవేటు కంపెనీ సీఈవోతో పాటు మరో ఇద్దర్ని అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఓ ప్రైవేటు కంపెనీలో సీఈవోగా చేస్తున్న జితేశ్ సిసోడియా.. వారం క్రితం బర్త్‌డే పార్టీ ఇచ్చాడు. ఆ పార్టీకి మహిళా మేనేజర్ కూడా హాజరైంది. ఈ కేసులో మరో మహిళా ఎగ్జిక్యూటివ్, ఆమె భర్త గౌరవ్ సిరోహి నిందితులుగా ఉన్నారు. గురువారం ముగ్గుర్ని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. నాలుగు రోజుల కస్టడీలోకి తీసుకున్నారు. బీఎన్ఎస్ చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద సుఖేర్ పోలీసు స్టేషన్‌లో కేసు బుక్ చేశారు. నిందితుల్ని రిమాండ్‌కు పంపినట్లు ఉదయ్‌పూర్ ఎస్పీ యోగేశ్ గోయల్ తెలిపారు. బర్త్‌డే పార్టీ ముగిసిన తర్వాత అతిథులు అందరూ వెళ్లిపోయారని, అయితే మహిళా ఎగ్జిక్యూటివ్ .. లేడీ మేనేజర్‌ను ఇంటి వద్ద డ్రాప్ చేస్తానని చెప్పింది. కారులో బాధిత మేనేజర్‌తో పాటు సిసోడియా,సిరోహి ఉన్నారు. దారిలో ఓ చోట ఆగి సిగరెట్లు కొన్నారని, ఆ సిగరెట్ తాగిన తర్వాత స్పృహ కోల్పోయినట్లు మేనేజర్ చెప్పింది. మరుసటి రోజు మళ్లీ నిద్ర లేచినట్లు పేర్కొన్నది. అయితే తనపై లైంగిక దాడి జరిగినట్లు అప్పుడు గుర్తించినట్లు ఆమె తెలిపింది.

# వెలిగొండ ప్రాజెక్ట్ పనుల పురోగతిపై మంత్రి ఆరా

## రిటైనింగ్ వాల్ వెంటనే పూర్తి చేయాలని ఆదేశం

అమరావతి,డిసెంబర్ 26 : వెలిగొండ ప్రాజెక్ట్ పనుల పురోగతిపై మంత్రి నిమ్మల రామానాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, ప్రాజెక్ట్ సీఈ, ఎస్ఈ, ఈఈలు, ఏజెన్సీ ప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ.. '7 కి.మీ టన్నెల్-2 లైనింగ్ పనుల్లో నేటికి 3.2 కి.మీ పూర్తయ్యింది. డిసెంబర్‌లో 456 మీటర్ల లక్ష్యానికి గానూ,432 మీటర్ల లైనింగ్ పనులు పూర్తి చేశాం. మిగిలిన 3.6 కి.మీ లైనింగ్ 2026 జూన్ కల్లా పూర్తి చేసేలా లక్ష్యం నిర్దేశించాం.

# పేద ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## 469 మంది కళ్యాణలక్ష్మీ మరియు షాదీముబారక్ రూ.4,69,54,404 విలువైన చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



జయశంకర్ భూపాలపల్లి: పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ, కొత్తపల్లిగోరి, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి మరియు గణపురం మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 469 మంది కల్యాణలక్ష్మి మరియు షాదీముబారక్ లబ్ధిదారులకు రూ.4,69,54,404 విలువైన చెక్కులను రేగొండ రైతువేదిక, చిట్యాల రైతువేదిక మరియు గణపురం జీపీ కార్యాలయ ప్రాంగాణంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయా చోట్ల మాట్లాడుతూ... పేద, మధ్య తరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు నిరుపేద కుటుంబాలకు వరంగా మారాయని అన్నారు. ఎలాంటి వివక్ష లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందుతుందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని, ముఖ్యంగా మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలల్లో ఆయా గ్రామాల సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.యాసంగికి చివరి ఆయకట్టు వరకు నీరందిస్తామన్న ఎమ్మెల్యే జీఎస్సార్... గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువు నుంచి నీటిని దిగువకు యాసంగి పంటల సాగుకు నీటిని ఈరోజు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా యాసంగి పంట సాగు చేసుకునేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. గణపసముద్రం చెరువు నీటిని విడుదల చేయడం ద్వారా ఆయకట్టు పరిధిలోని పొలాలకు సరిపడా నీరు అందుతుందన్నారు. నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు రైతులకూ సమాన ప్రాధాన్యత ఇస్తూ సాగునీటి సరఫరా కొనసాగుతుందని, కాలువలు, డిస్ట్రిబ్యూటరీల నిర్వహణపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నీటి వృథా జరగకుండా పర్యవేక్షణ పెంచినట్లు పేర్కొన్నారు. రైతులే ప్రభుత్వానికి కేంద్రబిందువని, వారి సంక్షేమమే లక్ష్యంగా సాగునీటి సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలు ప్రారంభం. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని, అందుకు చెకుముకి సంబరాలు, సైన్స్ ఫెయిర్ దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పద్మ నగర్ లోని పారమిత హెరిటేజ్ స్కూల్లో ఈనెల 26 నుండి 28 వరకు రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలు నిర్వహిస్తున్నారు.శుక్రవారం ఈ సంబరాల ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉంటూ ప్రతి అంశాన్ని శాస్త్రీయ కోణంలో ఆలోచించాలని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్, చెకుముకి సంబరాలు వంటివి ఉపకరిస్తాయని తెలిపారు. విద్యార్థుల్లో ప్రజల్లో మూఢనమ్మకాలను చెరిపివేస్తూ సైన్స్ కోణంలో అవగాహన కల్పిస్తున్న జనవిజ్ఞాన వేదిక సేవలు అభినందనీయమని తెలిపారు. నిత్యజీవితంలో రోజువారి కార్యక్రమాన్నీ సైన్స్ తో ముడిపడి ఉన్నాయని అన్నారు. విద్యార్థులు ముఖ్యంగా గణితం, సైన్స్ సబ్జెక్టులపై దృష్టి పెట్టాలని అన్నారు. నేర్చుకున్న అంశాలను నిత్యజీవితంలో సైన్స్ కోణంలో పరిశీలించాలని సూచించారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ తోటి విద్యార్థులతో చర్చించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు థియరీ పాఠాలతోపాటు ప్రాక్టికల్స్ పై దృష్టి సాధించాలని అన్నారు. అన్ని పాఠశాలల్లో సైన్స్ ప్రయోగశాలలను తప్పనిసరిగా ఉపయోగించాలని అన్నారు. మోడల్ స్కూల్ పిల్లలు సైన్స్ పట్ల చూపుతున్న ఉత్సాహం అభినందనీయమని, వారి ప్రయోగాలు, ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. పాఠశాలల్లో వివిధ అంశాల్లో విద్యార్థుల అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన క్లబ్స్ సభ్యులు మరింత మంది విద్యార్థులు రాణించేలా తీర్చిదిద్దాలని సూచించారు. తాను గతంలో సైంటిస్ట్ గా పని చేసిన అనుకోని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర అధ్యక్షులు చెలిమెల రాజేశ్వర్, జెవివి రాష్ట్ర కార్యదర్శి పి.మనీంద్రం, సీసీఎంబి మాజీ డైరెక్టర్ మోహన్ రావు, నిమ్స్ మాజీ డైరెక్టర్ ప్రసాదరావు, పారమిత విద్యాసంస్థల చైర్మన్ ప్రసాదరావు, చక్రపాణి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, జె వి వి వైస్ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి, జె వి వి నాయకులు ఆనంద్ కుమార్, వెంకటేశ్వరరావు, రామచంద్రయ్య, శ్రీకాంత్, వరప్రసాద్, అందే సత్యం, సిహెచ్ రామరాజు,ఆర్ వెంకటేశ్వరరావు,ఎన్ దేవేందర్,గంగారాం,శంకర్, రమేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై కెసిఆర్ సమరశంఖం

(మొదటి పేజీ తరువాయి)



గజ్వేల్,డిసెంబర్ 26: పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్ రావు సమరశంఖం పూరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ ఆశించిన ఫలితాలను సాధించలేకపోయిన నేపథ్యంలో, మళ్ళీ 'నీళు-నిధులు-నియామకాలు' అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని కేసీఆర్ కృతనిశ్చయంతో ఉన్నారు. సిఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా నుంచే సమరం పూరించాలని చూస్తున్నట్లుగా తెలుస్తోంది. శుక్రవారం ఎర్రవల్లిలోని తన నివాసంలో ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల ముఖ్య నేతలతో ఆయన సుదీర్ఘంగా సమావేశమై పార్టీ భవిష్యత్తు కార్యాచరణను ఖరారు చేశారు. ప్రధానంగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ నీటి కేటాయింపులకు అంగీకరించడం ద్వారా దక్షిణ తెలంగాణ రైతాంగానికి తీరని అన్యాయం చేస్తోందని కేసీఆర్ మండిపడ్డారు.ఈ అన్యాయాన్ని ఎండగట్టడమే కాకుండా, క్షేత్రస్థాయిలో రైతులను చైతన్యపరచడానికి మూడు ఉమ్మడి జిల్లాల్లో మూడు భారీ బహిరంగ సభలను నిర్వహించాలని ఈ భేటీలో నిర్ణయించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పరిగిలో ఒక సభను, నల్గొండ జిల్లాలోని దేవరకొండ లేదా కొండమల్లేపల్లిలో రెండో సభను, మహబూబ్‌నగర్ జిల్లాలో అత్యంత భారీ స్థాయిలో మూడో సభను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.రాబోయే అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే ఈ బహిరంగ సభలను ప్రారంభించాలని కేసీఆర్ నేతలకు దిశానిర్దేశర చేశారు. సంక్రాంతి పండుగ కంటే ముందే ఒక సభను నిర్వహించి, పండుగ తర్వాత మిగిలిన రెండు సభలను పూర్తి చేయాలా? లేక మూడు సభలను సంక్రాంతి తర్వాతే వరుసగా నిర్వహిం చాలా అనే అంశంపై తేదీలను త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. ముఖ్యంగా ఈ మూడు సభలకు కేసీఆర్ స్వయంగా హాజరై ప్రసంగించబోతుండటంతో అటు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. గత పదేళ్ల తమ పాలనలో చేసిన అభివృద్ధిని, ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పోలుస్తూ ప్రజల్లోకి వెళ్లాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో వెనకడుగు వేయకూడదని ఆయన నేతలకు స్పష్టం చేశారు. ఈ సభల ద్వారా దక్షిణ తెలంగాణలో బీఆర్ఎస్ తన పట్టును తిరిగి నిరూపించుకోవాలని చూస్తోంది.

# ఎప్పటికైనా సొంతింటికి వెళ్లాల్సిందే

## ఢిల్లీ నాయకత్వం పిలుపుకోసం ఎదురు చూస్తున్నా

### గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

హైదరాబాద్,డిసెంబర్ 26:ఎమ్మెల్యే రాజాసింగ్ మళ్లీ వార్తల్లోకి వచ్చారు. ఎప్పికైనా సొంతింటికి వెళ్లక తప్పదని చెప్పారు. ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఉండి, ఒక అన్నయ్య గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోతే.. ఏదో ఒక రోజు అతను ఇంటికి తిరిగి రావాల్సి ఉంటుందన్నారు. అలాగే తాను కూడా ఈ రోజు కాకపోయినా రేపైనా తన ఇంటికి తిరిగి వెళ్లాల్సి ఉంటుందని చెప్పారు. అయితే ఆ శుభ సమయం ఎప్పుడు వస్తుందో చెప్పలేనంటూ దాటవేశారు. తాను బీజేపీకినిజమైన సైనికుడిని అని తెలిపారు. ఢిల్లీ లేదా రాష్ట్ర నాయకులు తనను పిలిచిన రోజున తిరిగి పార్టీలోకి వస్తానని తేల్చి చెప్పారు. ఇంతకు ముందు కూడా తాను ఇదే అభ్యర్థన చేశానని.. ఇప్పుడు కూడా అదే అభ్యర్థన చేస్తున్నానని చెప్పారు.అసెంబ్లీలో స్వేచ్ఛ కల్పించాలని, ప్రతి ఎమ్మెల్యే, ప్రతి ఎంపీకి వారి నియోజకవర్గంలో స్వేచ్ఛ ఇవ్వాలని.. అప్పుడే బీజేపీ భవిష్యత్తులో అధికారంలోకి రాగలదని రాజాసింగ్ అన్నారు. ఈరోజు కాకపోయినా రేపైనా తనకు ఢిల్లీ పెద్దల నుండి లేదా రాష్ట్ర పెద్దల నుంచి పిలుపు వస్తుందని ఖచ్చితంగా తెలుసని చెప్పారు. వారి నుంచి ఫోన్ వస్తే.. తాను ఒకటే ఒక రిక్వెస్ట్ చేస్తానని అన్నారు. తమకు పార్టీ పెద్ద నాయకులు నుంచి స్వేచ్ఛ ఇవ్వండి అని కోరతానని చెప్పారు. అలా స్వేచ్ఛ ఇచ్చిన తర్వాత.. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలతో తాము ఏ విధంగా యుద్ధం చేస్తామో అంతా చూస్తారని రాజాసింగ్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ కొంతకాలం క్రితం బీజేపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన ఏ పార్టీలో చేరకుండా ఒంటరిగానే ఉన్నారు. అయితే ఇటీవల ఆయన తిరిగి మళ్లీ బీజేపీలో చేరతారంటూ ఊహాగానాలు వస్తున్నాయి. ఈ విషయమై ఆయన..పార్టీ అగ్రనేతలతో చేసిన చర్చలు సఫలమైనట్లు కూడా తెలుస్తోంది.



# టార్గెట్ 160 దిశగా విజయ్ వ్యూహాలు

**తమిళనాడులో ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. అందులోనూ ఇటీవల పార్టీని ఏర్పాటు చేసిన నటుడు విజయ్ మరింత స్పీడ్ పెంచారు. పార్టీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై నిర్ణయాల కోసం కమిటీలను నియామకం జరిగింది. తమిళనాట డీఎంకే పార్టీకి తానే ప్రత్యామ్నాయం అని నిరూపించుకునే ప్రయత్నంలో ఉన్నారు.**

ఎండీఎంకే పార్టీకి బలంగా ఉన్న కొంగు మండలం ప్రాంతంలో పాగా వేసి వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నారు.తమిళనాడులో 2026 తొలి త్రైమాసికంలో ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలకు కొద్ది నెలలే ఉండడంతో రాజకీయ పార్టీలు వ్యూహాలు, ప్రతి వ్యూహాలతో ముందుకు వెళుతున్నాయి. ఇప్పటిదాకా తమిళనాడులో డీఎంకే, ఏడిఎంకె పార్టీలే మార్చి.. మార్చి అధికారాన్ని సొంతం చేసుకుంటూ వస్తున్నాయి. ఇటీవల నటుడు విజయ్ సొంత పార్టీని ఏర్పాటు చేసి ఈసారి ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారు. గత మూడు నెలలుగా శని ఆదివారాలు ప్రజల్లోకి వెళ్లేందుకు వీకెండ్ టూర్ ఏర్పాటు చేసుకున్న విజయ్ ఆ దిశగా వరుస సభలు నిర్వహించారు. అయితే కరూర్ లో తొక్కిసలాటలు 41 మంది మృతి చెందడంతో సభలకు ఇచ్చే అనుమతి విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. దీంతో టీవీకె పార్టీ స్పీడ్ కాస్త తగ్గింది..అయితే ప్రధాన పార్టీల నుంచి సీనియర్ లీడర్లను తమ వైపు తిప్పుకోవడంలో విజయ్ బాగా సక్సెస్ అయ్యారు. తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అన్నాడీఎంకెలో సీనియర్ గా ఉన్న మాజీమంత్రి సెంగోట్టియన్, మరో సీనియర్ నేత నాంజల్ సంపత్ సహా పలువురు విజయ్ పార్టీలో చేరారు. ఎఐడీఎంకే నుంచి మరికొందరు సీనియర్ నేతలను పార్టీలోకి చేర్చుకునేందుకు ఇప్పటికే రంగం సిద్ధమైంది. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ప్రజల్లోకి వెళ్ళేందుకు మరింత వ్యూహాత్మకంగా విజయ్ ఏర్పాట్లు చేసుకుంటున్నారు.చెన్నైలోని పార్టీ కార్యాలయంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రచార కార్యక్రమాలు, కూటమి ఏర్పాటులో ఏఏ పార్టీ ఉండాలి అన్న అంశంపై నిర్ణయాలు.. ఎన్నికల మేనిఫెస్టో లో ఏ ఏ అంశాలు ఉండాలి. ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. అందుకోసం ఏర్పాటు చేసిన కమిటీలు వాటికి సంబంధించిన నివేదికలు సిద్ధం చేయనున్నాయి. విజయ్ సీఎం అభ్యర్థిగా అంగీకరించే పార్టీలతోనే పొత్తు ఉంటుందని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఎన్నికల్లో తమ మేనిఫెస్టో లో ఉండాల్సిన అంశాల పై కమిటీ నివేదిక రూపొందించాలని విజయ్ సూచించినట్లు సమాచారం. ప్రచార కార్యక్రమాలు సభల విషయంలో అందుకోసం ఏర్పాటు చేసిన కమిటీ ప్రణాళికలను సిద్ధం చేయాల్సి ఉంటుంది. విజయ్ తమిళనాడులో డీఎంకే పార్టీకి కూడా సాధ్యం కానీ కొంగు మండలంలో పట్టు ఏడీఎంకే పార్టీకి ఉంది.. అలాంటి చోట పట్టు సాధించడం కోసం అక్కడ బలమైన నాయకుడు మాజీ సీఎం పలనీ స్వామి సామాజిక వర్గానికి చెందిన సెంగోటియన్ ను పార్టీలోకి చేర్చుకున్నారు విజయ్. సంస్థాగతంగా పార్టీ బలపడాలంటే పార్టీలో అనుభవం ఉన్న ఇలాంటి సీనియర్లు ఉండాలని భావించిన విజయ్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇదేవిధంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఒక్కో సీనియర్ నేతను తన పార్టీలోకి చేర్చుకుని సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసే దిశగా ముందుకు వెళుతున్నారు. మరోవైపు ఏడిఎంకె బీజేపీ కోటమిలోకి విజయ్ ను తీసుకురావాలని ఆ రెండు పార్టీలు తీవ్రంగా ప్రయత్నించినా అది కుదరలేదు. తీరా ఏడీఎంకెలోని బలమైన నేతలని తన వైపు లాక్కుని అన్నాడీఎంకే కి కోలుకోలేనీ దెబ్బ తగిలేలా చేస్తున్నారు.



# బిజెపి స్వయంకృతం!

పంచాయితీ ఎన్నికల్లో బిజెపి చతికిల పడింది. వచ్చిన సీట్లను చూసి మురిసిపోతై మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. కనీసం మూడో స్థానంలో ఉండాల్సిన సంఖ్యలో కూడా సర్పంచ్ పదవులను గెల్చుకోఏక పోయింది. ఈ క్రమంలో ఇక కాషాయ పార్టీ బలపడడం ఇప్పట్లో అసాధ్యమన్న భావన వస్తోంది. ప్రజలు మందలించినా, ప్రజలు ఛీత్కరించుకుంటున్నా.. తెలంగాణ బిజెపిలో మార్పు కానరావడం లేదు. అధికార కాంగ్రెస్‌ను విమర్శించడమే లక్ష్యంగా పార్టీ ప్రస్థానం సాగుతోంది. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా చెప్పుకోదగ్గ రీతిలో రాష్ట్రానిక నిధులు విడుదల జరగడం లేదు. పనులు సాగడం లేదు. ఇది గత పుష్కరకాలంగా ఇలాగే సాగుతోంది. ఈ క్రమంలో ప్రజలు బిజెపిని ఎందుకు నమ్ముతారన్నది గమనించడం లేదు. పక్కన ఎపిలో బిజెపి నేతలు కేందరం నుంచి అనేక పనులు రాబట్టుకుంటున్నారు., ప్రాజెక్టులను సాధిస్తున్నారు. కానీ తెలంగాణలో కనీసం రోడ్లకు దిక్కులేదు. కంటోన్మెంట్ భూములల బదలాయింపుకు ఇప్పటికీ పేచీలు తప్పడం లేదు. రాష్ట్రం ఏదైనా కోరితే కొర్రీలు తప్ప మరోటి కానరావడం లేదు. ఇద్దరు కేంద్రమంత్రులు, మరో ఏడుగురు ఎంపిలు ఉన్నా లాభం కనిపించడం లేదు. అందుకేనేమో బిజెపి పని తీరుపై ఇటీవల ప్రధాని మోడీ గట్టిగానే హెచ్చరించారు. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, మరో ఎనిమిది మంది ఎంపీలు పార్టీకి ఉన్నా బలమైన పార్టీగా ఉంటూ.. రాష్ట్రానికి ఎంతో చేయవచ్చు. అలాగే ఓబిసి మోర్చా నేతగా మరో రాజ్యసభ ఎంపి లక్ష్మణ్ కూడా ఉన్నారు. వీరంతా కాంగ్రెస్‌ను తిట్టిపోయడం తప్ప మరో పని పెట్టుకోలేదు. దీనికితోడు అంతర్గత కుమ్ములాటలు గతంలో ఎప్పుడూ లేనంతగా కనిపిస్తు న్నాయి. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు విమర్శలకే పరిమితం అవుతున్నారు. ప్రజలను అకకున చేర్చుకునే పనులేవీ కనిపించడం లేదు. దాదాపు ఐదేళ్ల క్రితం జరిగిన జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో మేయర్ పీఠానికి చేరువగా వచ్చింది. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని, అప్పుడు ఒకటి రెండు సీట్లకు పరిమితం చేసి ప్రధాన ప్రతిపక్షంగా బీజేపీ అవతరించింది. ఆ తర్వాత బండి సంజయ్ నాయకత్వంలో మరింత దూకుడు ప్రదర్శించింది. ఈ నేపథ్యంలో శాసనసభ ఎన్నికలకు ముందు బండి సంజయ్ నాయకత్వాన్ని మార్చారు. ఎందుకు మార్చారో తెలియదు. కానీ అప్పటి నుంచి పార్టీ దూకుడు తగ్గింది. ఆ ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై పడింది. అధికారంలోకి వస్తామనుకున్న బిజెపిని ప్రజలు పక్కన పెట్టారు. ఇప్పుడ సర్పంచ్ ఎన్నికల్లో కూడా గట్టిగా బుద్ది చెప్పారు. రెండువిడతల్లో కలిపి స్వతంత్రులకు వచ్చిన స్థానాలు కూడా రాలేదు. పంచాయితీ ఎన్నికల్లో సత్తా చాటలేదు. జూబ్లీహిల్స్ ఎన్నికలో డిపాజిట్ కోల్పోయారు. అయినా వారిలో పరివర్తన కానరావడం లేదు. ఆత్మపరిశీలన చేసుఓవడం లేదు. దీనికితోడు బండి, ఈటెల మధ్య అంతర్గత కుమ్ములాటలు రాజుకుంటున్నాయి. పార్టీ రాష్ట్ర నాయకుల మధ్య నెలకొన్న అంతర్గత కుమ్ములాటలు మరొక కారణంగా పార్టీ అడుగులు ముందుకు పడడం లేదు. రెండేళ్ల క్రితం రాష్ట్రంలో ఎలాగైనా అధికారంలోకి రావాలన్న పట్టుదలతో వివిధ పార్టీలకు చెందిన బలమైన నాయకులను బీజేపీలో చేర్చుకున్నారు. దీంతో భవిష్యత్తుపై పార్టీ శ్రేణుల్లో ఆశలు చిగురించాయి. ఈ నేపథ్యంలో శాసనసభకు ఎన్నికలు రావడం, పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచి బండి సంజయ్‌ను తప్పించడం జరిగింది. దీంతో ఎందుకనో ప్రజలు బిజెపి పట్ల నమ్మకాన్ని కోల్పోయారు. బిఆర్‌ఎస్‌తో కుమ్మక్కయ్యారన్న వార్తలు బలంగా ప్రసారం కావడంతో బిజెపికి ఎదురుదెబ్బలు తప్పడం లేదు. రెండేళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి బిజెపి స్వయంకృతాపరాధం తప్ప మరోటి కాదు.. ఆ తర్వాత ఆరు నెలలకు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి చెందిన బలమైన నాయకులను బీజేపీ కేంద్ర

నాయకత్వం ఎన్నికల బరిలోకి దించింది. దీంతో కాంగ్రెస్‌తో సమానంగా ఎనిమిది స్థానాలను పార్టీ గెలుచు కోగలిగింది. ఆ తర్వాత నుంచి రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి కష్టాలు మొదలయ్యాయి. నివురుగప్పిన నిప్పులా పార్టీలో ఉన్న అంతర్గత కుమ్ములాటలు పార్టీని దెబ్బతీశాయి. గ్రేటర్ హైదరాబాద్ లో పార్టీ మొదటి నుంచీ బలంగా ఉండేది. ఎమ్మెల్యే రాజాసింగ్ లాంటి వారు ఇదే విషయమై నిలదీస్తున్నా కేంద్ర నాయకత్వం పట్టించుకోలేదు. ఆయనను పార్టీలో కొనసాగించేందుకు ఎవ్వరు కూడా ప్రయత్నించలేదు. అందుకే బిజెపి బలం 8 నుంచి ఏడుకు పడిపోయింది. కేంద్రంలో అధికారంలో ఉన్నందున లబ్ది పొందాల్సిన పార్టీ ఆ దిశగా కృషి చేయడంలేదు. మరోవైపు కాంగ్రెస్‌కు తామే ప్రత్యామ్నాయమని ప్రజలను నమ్మించే దిశగా కూడా పనిచేయడం లేదు. ప్రజా బలం ఉన్న నాయకులు పార్టీలో చేరినప్పటికీ పార్టీలో ఛరిష్మా లేకుండా పోయింది. ఈ నేపథ్యంలోనే బీసీ నాయకత్వం అంశం కూడా తెరపైకి వచ్చింది. పార్టీకి బీసీలే నాయకత్వం వహించాలన్న డిమాండ్ అంతర్గతంగా బలపడుతూ వచ్చింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగిన ఏ ఎన్నికల్లోనూ కూడా బీజేపీ తన పట్టును ప్రదర్శించలేక పోయింది. తాజాగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కూడా పార్టీ పరిస్థితి అధ్వానంగా మారింది. ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో కూడా సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ పనితీరు పేలవంగా ఉండడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల తర్వాత పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి ప్రయత్నాలు జరిగిన దాఖలాలు లేవనడానికి సర్పంచ్ ఎన్నికల ఫలితాలే నిదర్శనం. తిరువనంతపురంలో గెలిచిన బిజెపి తెలంగాణలో మాత్రం చతికిల పడింది. ఇందుకు పార్టీ నేతల లోపభూయిష్ట విధానాలే కారణంగా చూడాలి.

(ఆధ్యాత్మిక చింతన)

## తిరుమల తరహాలో అన్ని ఆలయాల్లో యూపిఐ పేమెంట్లు

**టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులకు ఆదేశం**

దేశవ్యాప్తంగా ఉన్న 60 టీటీడీ ఆలయాల్లో భక్తులు సులభతరంగా యూపీఐ పేమెంట్లు చేసేందుకు వీలుగా కియోస్క్ మిషన్లు, క్యూఆర్ కోడ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆదేశించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో గల ఆయన కార్యాలయంలో సోమవారం ఉదయం సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల్లో టీటీడీ నిర్మించదలచిన ఐదువేల ఆలయాలకు గాను అవసరమైన రెండు, మూడు డిజైన్లు సిద్ధం చేయాలని సీఈని ఆదేశించారు. తద్వారా ఆయా ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణ పక్రియ వేగవంతమవుతుందని తెలిపారు. తిరుపతిలోని వినాయక నగర్ వద్ద ఉన్న టీటీడీ స్టాఫ్ క్వార్టర్స్ ఆధునీకరణ పనులను త్వరితగతిన చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని చీఫ్ ఇంజనీర్ ను ఆదేశించారు. ఆ ప్రాంతంలో సీసీ కెమెరాల ఏర్పాటు పనులను కూడా వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లుల విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలన్నారు. అప్పలాయగుంట ఆలయం వద్ద భక్తులకు సమాచారం తెలిసేలా సమాచార సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శ్రీవారి ఆలయం లో ఉన్న కదిలే వంతెన మరమ్మతు పనులను వైకుంఠ ఏకాదశిలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముంబైలోని బాంద్రా ఆలయంలో జేఈవో, చీఫ్ ఇంజనీర్,సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికాలయాలకు నియమించిన ప్రత్యేక అధికారులు ఆయా ఆలయాల అభివృద్ధికి సంబంధిత అధికారుల తో సమన్వయం చేసుకుని సత్వర చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశిం చారు. తిరుమల తరహాలో తిరుచానూరు, తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో కూడా టీటీడీ అందిస్తున్న సేవలపై భక్తుల నుండి అభిప్రాయ సేకరణ చేయాలని చెప్పారు. కర్ణాటకలోని బెలగావి లో ఆలయం నిర్మాణం, బీహార్ లోని పాట్నాలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయింపుపై ఆయా అధికారులతో సంప్రదించి ఆలయాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ధార్మిక ప్రచురణలకు సంబంధించి ఇదివరకే ముద్రించిన పుస్తకాల పంపిణీ విషయంలో తగు సూచనలు చేసేందుకు నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా టీటీడీ ప్రచురణల్లో బాగా డిమాండ్ .



# తిరుమలలో పటిష్టంగా వైకుంఠద్వార దర్శనాలు

**ఏర్పాట్లను పరిశీలించిన ఛైర్మన్ నాయుడు**

తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని వైకుంఠ ద్వార దర్శనాలకు విస్తృత ఏర్పాట్లు చేశామని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు ఉంటాయని చెప్పారు. తిరుమలలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటి మూడు రోజులకు ఎలక్ట్రానిక్ లక్కీడిప్ ద్వారా టోకెన్లు కేటాయించాం. మిగతా ఏడు రోజులు సామాన్య భక్తులకు టోకెన్లు లేకపోయినా సర్వదర్శనం ద్వారా వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తాం. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టిసారించాం అని తెలిపారు. భక్తుల రద్దీ ఉన్న ప్రదేశాల్లో ఏర్పాట్లు, సదుపాయాలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. దాత మంతెన రామలింగరాజు సహకారంతో పీఏసీలను అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దుతాం అన్నారు. ఇటీవల రూ.9కోట్లు విరాళంగా ఆయన అందించారు. ఆలయ ధ్వజస్తంభాల కోసం 100 ఎకరాల్లో స్వయంగా దివ్య వృక్షాలను పెంచాలని భావిస్తోంది. పలమనేరులో తితిదే గోశాల ఆవరణ వృక్షాల పెంపుదలకు అనువైన స్థలంగా గుర్తించాం. మంగళవారం తితిదే పాలకమండలి సమావేశం జరుగుతుంది. 50 అజెండా అంశాలపై చర్చిస్తాం. దివ్య వృక్షాల ప్రాజెక్టుపై పాలక మండలి సమావేశంలో చర్చించి నిర్ణయం ప్రకటిస్తాం అని బీఆర్ నాయుడు తెలిపారు. ఇదిలావుంటే బోర్డు సభ్యులు శాంతారం, నరేష్ కుమార్‌లతో కలిసి తిరుమలలోని యాత్రికుల వసతి సముదాయం-2 ను పరిశీలించారు. ఈ సందర్భంగా లాకర్ల జారీ కేంద్రం, కళ్యాణకట్ట, అన్నప్రసాద విభాగాలను పరిశీలించి భక్తులతో మాట్లాడారు. గత వైకుంఠ ఏకాదశి అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. అందుబాటులో ఉన్న సౌకర్యాలపై భక్తులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారని, అయితే సాధారణ భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని ఛైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈఈ వేణుగోపాల్, డిప్యూటీ ఈవో (రిసెప్షన్) భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# లేడీ ఓరియెంటెడ్ కథకు గ్రీన్‌సిగ్నల్?

కథాంశాల ఎంపికలో కొత్తదనం, పాత్రలపరంగా వైవిధ్యాన్ని ప్రదర్శిస్తూ దక్షిణాదిలో తిరుగులేని ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది సాయిపల్లవి. ఈ ఏడాది 'తండేల్'తో ప్రేక్షకుల్ని అలరించిందీ భామ. ప్రస్తుతం హిందీలో భారీ పౌరాణిక చిత్రం 'రామాయణ'లో నటిస్తున్నది. తాజా సమాచారం ప్రకారం తెలుగులో ఈ అమ్మడు ఓ మహిళా ప్రధాన చిత్రంలో నటించబోతున్నట్లు తెలిసింది. గౌతమ్ తిన్ననూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారని సమాచారం. బలమైన భావోద్వేగాలతో వెండితెరపై కథల్ని ఆవిష్కరిస్తుంటారు దర్శకుడు గౌతమ్ తిన్ననూరి. సాయిపల్లవిని దృష్టిలో పెట్టుకొని ఆయన ఓ అద్భుతమైన లేడీ ఓరియెంటెడ్ స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారట. ఇటీవలే సాయిపల్లవికి కథ వినిపించారని, ఆమె ఈ సినిమాకు సూత్రప్రాయంగా అంగీకరించిందని ఫిల్మ్‌నగర్ టాక్. ఈ చిత్రాన్ని గీతా ఆర్ట్స్ నిర్మించనుందని సమాచారం. అయితే ఈ వార్తలో నిజమెంతో తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారి క ప్రకటన రావాల్సిందే.





# మాస్ సాంగ్ కమింగ్

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో అగ్ర హీరోలైన చిరంజీవి, వెంకటేశ్ కలిసి ఓ మాస్ సాంగ్‌లో చిందేశారు. మరి... వారి డ్యాన్స్‌లు ఏ రేంజ్‌లో ఉన్నాయో తెలియాలంటే ఈ నెల 30 వరకూ వేచి చూడాల్సిందే. చిరంజీవి హీరోగా నటించిన చిత్రం 'మన శంకరవరప్రసాద్‌గారు'. 'పండగకి వస్తున్నారు' అన్నది ట్యాగ్‌లైన్. ఈ ఏడాది సంక్రాంతికి వెంకటేశ్ హీరోగా నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీతో బ్లాక్‌బస్టర్ అందుకున్న అనిల్ రావిపూడి ఈ మూవీకి దర్శకత్వం వహించారు. నయనతార హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాలో హీరో వెంకటేశ్ ముఖ్యపాత్ర పోషించారు. అర్చన సమర్పణలో సాహు గార?టి, సుష్మిత కొణిదెల నిర్మించారు. సంక్రాంతి సందర్భంగా 'మన శంకరవరప్రసాద్‌గారు' 2026 జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించిన ఈ మూవీ నుంచి ఇప్పటికే 'మీసాల పిల్ల...', 'శశిరేఖ..'పాటలు విడుదలైన సంగతి తెలిసిందే. ఈ చిత్రం కోసం చిరంజీవి, వెంకటేశ్ ఓ మాస్ నంబర్‌కి డ్యాన్స్ చేశారు. ఈపాట ప్రోమోని నేడు రిలీజ్ చేసి, పూర్తిపాటని ఈ నెల 30న విడుదల చేయనున్నట్లు ప్రకటించి, 'మెగా విక్టరీ మాస్ సాంగ్' కమింగ్ అంటూ చిరంజీవి, వెంకటేశ్ డ్యాన్స్ చేస్తున్న పోస్టర్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. ఈ చిత్రానికి కెమెరా: సమీర్ రెడ్డి.

## రామ్, భాగ్యశ్రీ ప్రేమ గీతం.. ఫుల్ వీడియో వచ్చేసింది

రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా'.. నవంబర్ 28న విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అనుకున్నంత రేంజ్‌లో మెప్పించలేదు. అయితే, నెటిజన్లలో కొందరు సినిమా బాగుందని మెచ్చుకున్నారు. అయితే, తాజాగా ఈ మూవీ నుంచి 'చిన్ని గుండెలో' అనే వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. ఇందులో రామ్, భాగ్యశ్రీ కెమిస్ట్రీ అదుర్స్ అని ప్రశంసలు వచ్చాయి. కృష్ణకాంత్ సాహిత్యం అందించిన ఈ సాంగ్‌ను మెర్విన్, సత్య యామిని ఆలపించగా.. వివేక్–మెర్విన్ స్వరాలు సమకూర్చారు. ఇందులో కన్నడ ప్రముఖ నటుడు ఉపేంద్ర కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. భారీ అంచనాలతో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించింది.




# బ్రేకప్ దిశగా సెల్వరాఘవన్ గీతాంజలి

తమిళ చిత్ర పరిశ్రమలో జీనియస్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న సెల్వరాఘవన్ వ్యక్తిగత జీవితం మరోసారి చర్చనీయాంశంగా మారింది. 'కాదల్ కొండేన్' సినిమాతో దర్శకుడిగా అరంగేట్రం చేసిన ఆయన, తన విభిన్నమైన కథన శైలి, భావోద్వేగాలతో నిండిన చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అయితే కెరీర్ ఎంత విజయవంతంగా సాగినా, ఆయన వ్యక్తిగత జీవితంలో మాత్రం ఒడిదుడుకులు తప్పలేదు. 2006లో ప్రముఖ నటి సోనియా అగర్వాల్‌ను సెల్వరాఘవన్ వివాహం చేసుకున్నారు. ఆ సమయంలో ఈ జంట ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. అయితే నాలుగేళ్లు గడిచిన తర్వాత, 2010లో వీరిద్దరూ విడాకులు తీసుకుని వేర్వేరు మార్గాల్లో వెళ్లిపోయారు. ఈ విడాకులు అప్పట్లో పెద్ద చర్చకే దారితీశాయి. ఆ తర్వాత కొంతకాలానికి సెల్వరాఘవన్ దర్శకురాలు గీతాంజలిని రెండో వివాహం చేసుకున్నారు. గీతాంజలి కూడా సినీ రంగానికి చెందినవారే కావడం విశేషం. ఆమె 'మాలై నేరత్తు మయక్కం' అనే చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ దంపతులకు ముగ్గురు పిల్లలు ఉండగా, చాలాకాలంగా కుటుంబంతో హ్యాపీగా ఉన్నట్టు కనిపించారు.అయితే తాజాగా గీతాంజలి తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుంచి సెల్వరాఘవన్‌కు సంబంధించిన ఫోటోలను పూర్తిగా డిలీట్ చేయడం ఇప్పుడు పెద్ద చర్చకు దారి తీసింది. పెళ్లై దాదాపు 14 ఏళ్లు గడిచిన తర్వాత ఇలా ఫోటోలు తొలగించడంతో, వీరిద్దరి మధ్య ఏదైనా విభేదాలు వచ్చాయా? విడాకుల దిశగా అడుగులు పడుతున్నాయా? అనే అనుమానాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ విషయంపై గీతాంజలి గానీ, సెల్వరాఘవన్ గానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయకపోవడంతో పుకార్లు మరింత బలపడుతున్నాయి. ఇదే సమయంలో సెల్వరాఘవన్ తమ్ముడు, స్టార్ హీరో ధనుష్ కూడా ఐశ్వర్య రజనీకాంత్‌తో విడాకులు తీసుకోవడం గమనార్హం. ధనుష్ విడాకుల తర్వాత ఇప్పుడు సెల్వరాఘవన్ విషయంలోనూ ఇలాంటి వార్తలు రావడంతో, అన్నదమ్ములిద్దరూ వ్యక్తిగత జీవితంలో ఒకే తరహా పరిస్థితులను ఎదుర్కొంటున్నారా? అనే ప్రశ్నలు అభిమానుల్లో ఉత్పన్నమవుతున్నాయి. అయితే సోషల్ మీడియా పోస్టుల ఆధారంగా మాత్రమే తుది నిర్ణయానికి రావడం తొందరపాటు అవుతుందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



## రాముడు, వానర సైన్యం సీన్స్.. ట్రైలర్ రిలీజ్

అవినాష్ హీరోగా పరిచయమవుతూ దర్శకత్వం వహించిన సినిమా 'వానర'. నిన్నటివరకు ఈ పేరుతోనే ప్రచారం చేశారు. ఇప్పుడు టైటిల్ మార్చినట్లు ప్రకటించారు. 'వనవీర' అనే పేరుని ఫిక్స్ చేశారు. జనవరి 1న థియేటర్లలోకి రాబోతున్న ఈ చిత్ర ట్రైలర్ ఇప్పుడు విడుదల చేశారు. కులం, రాజకీయ అంశాలతో తీసిన ఈ సినిమాలో డివోషనల్ టచ్ కూడా ఉంది. ఈ మేరకు ట్రైలర్‌లో రాముడు, వానర సైన్యం, లంకకు వారధి కట్టడం లాంటి గ్రాఫిక్ విజువల్స్ చూపించారు. అయితే స్టోరీకి రాముడు, వానర సైన్యానికి లింక్ చేసి ఎలా చూపిస్తారో? ఇందులో సిమ్రన్ చౌదరి హీరోయిన్‌గా చేయగా.. వివేక్ సాగర్ సంగీతమందించాడు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.